

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 116 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 2 సెప్టెంబర్ 2025 | వెల : 4/-



## 2050 నాటికి మరింత గ్రేటర్‌గా

# హైదరాబాద్

- నగరాన్ని దీర్ఘకాలికంగా విస్తరించేందుకు పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని
- మాస్టర్ ప్లాన్ 2050 రూపకల్పన ప్రస్తుతం జరుగుతోందని.. ఇందులో నగర అభివృద్ధి, పారిశ్రామిక జోన్లు, నివాస అవసరాలు, రవాణా సదుపాయాలు

హైదరాబాద్

హైదరాబాద్ భవిష్యత్ వృద్ధిని దృష్టిలో పెట్టుకొని.. దాదాపు 30 వేల ఎకరాల భూమి అవసరమని హెచ్ఎండీఏ కమిషనర్, హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ ఎండీ సర్ఫరాజ్ అహ్మద్ ఇటీవల వెల్లడించారు. ఆయన ఢిల్లీలో జరిగిన నరెడ్కో సదస్సులో మాట్లాడుతూ.. - మిగతా3లో

# వరదల నష్టంపై నివేదిక ఇవ్వండి

- గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా
- ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు.
- ఇక భారీ వర్షాల సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.
- వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సమీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోమీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని - మిగతా3లో




## రష్యా చమురు కొనుగోళ్లు నిబంధనల ఉల్లంఘన కాదు

- కేంద్ర పెట్రోలియం శాఖా మంత్రి హర్దీప్‌సింగ్ పూరి
- కొందరు విమర్శకులు రష్యా చమురుకు భారత్ లాండ్రోమ్యాట్‌గా మారిందని విమర్శిస్తున్నారు
- ప్రపంచ చమురుధరలను స్థిరకరించే యంత్రాంగంగా భారత్ పనీ చేస్తోంది
- ప్రస్తుతం న్యూఢిల్లీ చమురు దిగుమతుల్లో రష్యా వాటా 37శాతంగా ఉంది



## 'సర్'పై నమ్మక లోపం వల్లే ఇంత పెద్ద అనిశ్చితి

- అభ్యర్థనలు, ఫిర్యాదులకు డెడ్‌లైన్ అనేది అవసరం లేదు
- ఓటర్ల ఫిర్యాదులు, అభ్యంతరాలను స్వీకరించదానికి సీఈసీ విధించిన డెడ్‌లైన్ గడువు సెప్టెంబర్ 1 తేదీని పొడిగించాలి
- నామినేషన్ చివరి తేదీ వరకూ కూడా అభ్యంతరాలను స్వీకరిస్తాం




# తెలుగువాడికి అవకాశం వచ్చింది.. మద్దతివ్వండి

- ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించాం
- "ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అత్యంత ప్రాధాన్యత ఉంది
- రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది

హైదరాబాద్

ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. "ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్లు రద్దు - మిగతా3లో




## అమెరికా సుంకాల వేళ.. దేశ చమురు దిగుమతుల్లో రష్యాదే అగ్రవాటా

- జులైలో భారత మొత్తం చమురు దిగుమతుల్లో 31.4 శాతం వాటాతో రష్యా అగ్రస్థానంలో నిలిచింది
- ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. మాస్కో రూ.31,775 కోట్ల మేర చమురు అమ్మకాలు నమోదు నమోదు
- 150 కోట్ల మంది చమురు అవసరాలకు తమకు చౌక ఇంధనం ముఖ్యం



## అఫ్గాన్‌ను అన్ని రకాలుగా ఆదుకుంటాం

- ఈ విపత్తులో కుటుంబసభ్యులను, సన్నిహితులను కోల్పోయిన వారికి తగిన శక్తినివ్వాలి
- గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు
- రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రతతో అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది.

# కవిత వ్యాఖ్యలతో అవినీతి జరిగిందనేది స్పష్టమైంది

- సీఎం రేవంత్‌పై కవిత చేసిన వ్యాఖ్యలను సరికాదు
- కుటుంబ గొడవల్ని తీసుకొచ్చి సీఎం రేవంత్‌పై రుద్దడం ఏంటి
- కాళేశ్వరంలో మామ కేసీఆర్ వాటా ఎంత..?, అల్లుడు హరీష్ రావు వాటా ఎంత? అనేది తేలాల్సి ఉంది.
- పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్



హైదరాబాద్

సీఎం కేవంత్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్‌రావులు కలిసి తన తండ్రి కేసీఆర్‌పై కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే కవిత చేసిన వ్యాఖ్యలను పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ ఖండించారు. సీఎం రేవంత్‌పై కవిత చేసిన వ్యాఖ్యలను సరికాదన్నారు. కుటుంబ గొడవల్ని తీసుకొచ్చి సీఎం రేవంత్‌పై రుద్దడం ఏంటని ప్రశ్నించారు. ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు మహేష్ గౌడ్. ' సీఎం రేవంత్‌పై కవిత చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నా. కవిత వ్యాఖ్యలతో కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని తేలిపోయింది. కాళేశ్వరంలో తప్పు చేసింది కేసీఆర్ లేదా హరీష్ రావా అనేది మాకు అనవసరం. వారి హయాంలో స్కామ్ జరిగిందనేది - మిగతా3లో

## షాంపూలు, హైబ్రిడ్ కార్లు, ఎలక్ట్రానిక్స్‌పై తగ్గనున్న జీఎస్టీ !

- షాంపూలు, హైబ్రిడ్ కార్లు, కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్‌పై ట్యాక్స్‌ను తగ్గించనున్నారు
- టాల్కమ్ పౌడర్, టూత్‌పేస్ట్, షాంపూలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించనున్నారు
- ఏసీలు, టీవీల్లాంటి ఎలక్ట్రానిక్ కన్జ్యూమర్ ఉత్పత్తులపై జీఎస్టీని 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించే అవకాశాలు




# భూదాన్ భూములు.. ఈడీ కీలక నిర్ణయం



- ప్రధానంగా పాతబస్తీలోని మునావర్ ఖాన్, ఖదీర్ ఉన్నిసా, సర్ఫాన్ నివాసాల్లో సోదాలు చేపట్టిన విషయం విదితమే.
- ప్రభుత్వ భూమిని అక్రమంగా విక్రయించడమే కాకుండా.. పత్రాలను వీరు ఫోర్జరీ చేసినట్లు గుర్తించింది.

హైదరాబాద్

తెలంగాణలో సంచలనం సృష్టించిన భూదాన్ భూముల వ్యవహారంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన దర్యాప్తును ముమ్మరం చేసింది. అందులోభాగంగా మహమ్మద్ మునావర్ ఖాన్, అతడి భార్య ఫైకా తహాఖాన్‌కు సంబంధించిన రూ. 4.80 కోట్లు విలువైన ఆస్తులను ఈడీ సోమవారం జప్తు చేసింది. బంజారాహిల్స్, శంషాబాద్, టోలిచౌక్‌లో ఉన్న వీరి ఆస్తులను జప్తు చేసింది. ప్రభుత్వ భూమిని అక్రమంగా విక్రయించడమే కాకుండా.. పత్రాలను వీరు ఫోర్జరీ చేసినట్లు గుర్తించింది. అలాగే మహమ్మద్ మునావర్ ఖాన్‌తోపాటు అతడిని సహకరించిన.. ప్రభుత్వ అధికారులపై సైతం మహేశ్వరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు కేసు నమోదు చేశారు. నాగారవం సర్వే నెంబర్ 181లో భూదాన్ భూమిని ఖాదర్ ఉనిస్సా రెవిన్యూ రికార్డులు మార్చినట్లు ఇప్పటికే గుర్తించారు. ఈ రెవెన్యూ రికార్డులు మార్చిన భూమిని మోసపూరితంగా ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు విక్రయించినట్లు - మిగతా3లో

# సిపిఎస్ రద్దు చేసి,ఓపిఎస్ పునరుద్ధరించాలి




**టీజీఈజెఏసి**

**మంచిర్యాల,సెప్టెంబర్01(సూర్యరేఖ)** సిపిఎస్ రద్దు చేసి,ఓపిఎస్ పునరుద్ధరణ చేయాలని రాష్ట్ర టీజీఈజెఏసిఇచ్చిన పిలుపుమేరకు మంచిర్యాల జిల్లాలోని టీజీఈజెఏసి చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో సోమవారం ఉద్యోగ,ఉపాధ్యాయ సంఘాల జిల్లా 18 మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాయకులు సభ్యులు ఉద్యోగులు ఉపాధ్యాయులు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం వద్ద మానవహారంగా ఏర్పడి ర్యాలీగా వెళ్లి జిల్లా పాలనాధికారికి మెమోరండం సమర్పించారు.ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ..రెండు దశాబ్దాలుగా ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు ఎంతోమంది ప్రాణాలు కోల్పోవడం జరిగిందని అన్నారు.సిపిఎస్ వలన వారి కుటుంబాలు నేడు దిక్కు తోచని స్థితిలో ఉన్నాయని అన్నారు.సిపిఎస్ రద్దు కొరకు ఓపిఎస్ పునరుద్ధరణ కొరకు వివిధ రకాలుగా టీజీ జెఏసి ఆధ్వర్యంలో పోరాటాలు చేయడం జరిగిందని,ప్రభుత్వంలో భాగమైన ప్రభుత్వ ఉద్యోగులనే ఇంత చిన్నచూపు చూసినట్లయితే,ప్రభుత్వ కార్యక్రమాలు ఎలా విజయవంతం అవుతాయని ప్రశ్నించారు. ఇటువంటి వివక్ష ఇంకెన్నాళ్లు కొనసాగుతుందని ప్రశ్నించారు.వెంటనే సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వివిధ సంఘాల నుండి జేఏసీ నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ ఉద్యోగుల భవిష్యత్తును దెబ్బతీస్తోందని,జీవన భద్రతకు హాని కలిగిస్తోందని అన్నారు.వృద్ధాప్యంలో కనీస భరోసా కలిగించే పాత పెన్షన్ విధానమే శాశ్వత పరిష్కారం అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను తక్షణం పరిష్కరించాలని,లేని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని జేఏసీ నేతలు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ మంచిర్యాల జిల్లా సెక్రెటరీ జనరల్ వనజా రెడ్డి,పిఆర్టియు తెలంగాణ జిల్లా అధ్యక్షులు ధరణికోట వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి సూరినేని గంగాధర్,ఎస్ టియుటిఎస్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోకల వెంకటేశ్వర్లు,శంకర్ గౌడ్,టిఆర్ఈఎస్ఏ రాష్ట్ర నాయకులు శ్రీనివాస్ దేశ్పాండే,జిల్లా ప్రధాన కార్యదర్శి లావుద్య కృష్ణ,పిఆర్టియు టీఎస్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు బండ శాంకరి,జిల్లా ప్రధాన కార్యదర్శి రాస రవి,డిటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఆసంపల్లి రమేష్,మోతే జయకృష్ణ టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పొన్న మల్లయ్య,జిల్లా కార్యదర్శి సునీత,ఎంపీఈవోస్ జిల్లా అధ్యక్షులు శ్రీపతి బాపూరావు,యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చక్రపాణి,గుర్రాల రాజ వేణు,టీఎస్ జెఎప్టిఏ కాళేశ్వరం థర్డ్ జోన్ అధ్యక్షులు అబ్దుల్ ఆజిజ్,తెలంగాణ నర్సింగ్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు కే రాజ్యలక్ష్మి,ఫోర్త్ క్లాస్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సుమిత్ గోవర్ధన్,పెద్ద సంఖ్యలో ఉద్యోగులు,వివిధ యూనియన్ల రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు మండలాల నాయకులు,సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎంపీ వంశీ ఆదేశాలతో ఇందారం గ్రామంలో హెల్త్ క్యాంపు



**మంచిర్యాల,సెప్టెంబర్1(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా చెన్నూర్ నియోజకవర్గంలోని జైపూర్ మండలం ఇందారం గ్రామంలో సింగరేణి ఎస్టిపిపి యాజమాన్యం ఆధ్వర్యంలో సోమవారం హెల్త్ క్యాంపు నిర్వహించారు.గత కొన్ని రోజుల క్రితం జైపూర్ ఎస్టిపిపి ప్రభావిత ప్రాంతాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణను యూత్ కాంగ్రెస్ చెన్నూర్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ కోరడంతో,ఆ విజ్ఞప్తి మేరకు వెంటనే స్పందించిన ఎంపీ వంశీకృష్ణా,ఎస్టిపిపి ఈడీకి లేఖ రాసి ప్రభావిత గ్రామాల్లో రెగ్యులర్ హెల్త్ చెకప్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.దీనికి అనుగుణంగా సోమవారం ఇందారం గ్రామంలో సింగరేణి ఎస్టిపిపి యాజమాన్యం తరపున హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయగా,గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య పరీక్షలు,మందులు పొందారు.ఈ సందర్భంగా చెన్నూర్ అసెంబ్లీ ఇండియన్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మొహమ్మద్ ఇలియాజుద్దీన్ మాట్లాడుతూ..ప్రభావిత గ్రామ ప్రజల తరఫున ఎంపీ గడ్డం వంశీకృష్ణ,మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి,ఎస్టిపిపి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జైపూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు చీర్ల శిశిందర్ యాదవ్,గడ్డం శివ సాయి గౌడ్,గడ్డం రాకేష్,సయ్యద్ అన్వర్,మహమ్మద్ జహీర్,సద్దాం,వసీం పెద్ద ఎత్తున యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వడియారం గ్రామంలో వన మహోత్సవం కార్యక్రమం





ఈత మొక్కలు నాటిన గౌడ సంఘం సభ్యులు

**చేగుంట,సెప్టెంబర్01(సూర్యరేఖ)** చేగుంట మండలం వడియారం గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వడియారం గౌడ సంఘం ఆధ్వర్యంలో 2000 ఈత మొక్కలు నాటారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌడ సంఘ సభ్యుడు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతో మన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాసరెడ్డి,ఎక్స్చేంజ్ సూపర్డెంట్ ఆఫ్ మెదక్,రామంపేట ఎక్స్చేంజ్ ఎస్సై,సిబ్బంది చేగుంట ఎమ్మార్వో,ఎంపీడీవో,ఎస్సై సహకారంతో మా వడియారం గ్రామంలో 2000 ఈత మొక్కలను ప్రభుత్వ అనుమతితో నాటడం జరిగిందన్నారు.ఈ మొక్కలను మేము సక్రమంగా కాపాడుకుంటూ అటు ప్రభుత్వానికి ఎక్స్చేంజ్ శాఖకు,ప్రజలకు కూడా రేపు ముందు ముందు అన్ని విధాల పానీయాలు మంచి స్వచ్ఛమైన కళ్ళు ఇస్తామని తెలియజేస్తున్నామన్నారు. రామాయంపేట ఎక్సేంజ్ ఎస్సై మాట్లాడుతూ. చెట్లను నాటడంతో పాటు వాటిని సంరక్షించే బాధ్యత గౌడ సంఘం తీసుకోవాలని అన్నారు. ప్రజలకు నాణ్యమైన కళ్ళు అందించవలసిన బాధ్యత గౌడ సంఘానికి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమాన్ని చేపట్టినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు .ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎక్స్చేంజ్ ఎస్ఐ విజయ్ సిద్ధార్థ హరీష్,ఎక్స్చేంజ్ సిబ్బంది వడియారం పంచాయతీ సెక్రెటరీ విజయపాల్ రెడ్డి,ఏపీవో శ్వేత,టెక్నికల్ అసిస్టెంట్ మాచర్ల,ఫీల్డ్ అసిస్టెంట్ లావణ్య,గౌడ సంఘ ప్రెసిడెంట్ యాద గౌడ్ అంకన్న గారి వెంకట గౌడ్,తీగల రామస్వామి గౌడ్,గిరి గౌడ్ సత్యనారాయణ గౌడ్,వెంకట గౌడ్,యాద గౌడ్,రాజు గౌడ్,గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు. స్టులు కృషి చేస్తారని పేర్కొన్నారు. అనంతరం ఉపాధ్యక్షులు చెపూరి విజయకుమార్ బొగ్గుల శివశంకర్,ఎరుపుల భూపాల్లు మాట్లాడుతూ..కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సమాజ స్థితిగతులపై ప్రజలను చైతన్య పరిచింది జర్నలిస్టులే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫసియోద్దీన్,గుడ్డి విట్టల్,చేపూరి సాయిబాబు,చుంచు మహేందర్ పాల్గొన్నారు.

## ఏడిదుల ఎల్లమ్మ దేవాలయం వద్ద వినాయక మండపంలో అన్నప్రసాదం..



**రామాయంపేట,సెప్టెంబర్1(సూర్య రేఖ)** రామాయంపేట పట్టణంలోని ఏడిదుల ఎల్లమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలో సోమవారం సాయంత్రం అన్న ప్రసాదం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామాయంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజా గౌడ్,ఎస్సై బాలరాజు,మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ ను ఆహ్వానించారు.ముందుగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు తీర్చుకున్నారు.అనంతరం వచ్చిన భక్తులకు అన్నప్రసాదం అందజేశారు.ఈ సందర్భంగా అస్నుద్దిన్ సిఐ వెంకటరాజా గౌడ్,ఎస్సై బాలరాజు,మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్ లకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అస్నుద్దీన్,జాల యాదగిరి,వంశీ,వెల్కమ్ నాగరాజు,చింతల రాములు,మర్కు రాజు,విద్యాకర్,పాతూరు సిద్ధరాములు తదితరులు పాల్గొని సేవ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.వినాయక మండపంలో భక్తులకు అన్నదానం నిర్వహించడంతో వందలాది మంది భక్తులు తృప్తిగా ప్రసాదాన్ని స్వీకరించారు.

## సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేనివని

మాసాయిపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వై.శివరాజ్



**మాసాయిపేట,సెప్టెంబర్1(సూర్యరేఖ)** సమాజంలో జర్నలిస్టుల సేవలు మరువలేనివని మాసాయిపేట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వై.శివరాజ్ అన్నారు.మాసాయిపేట మండల పరిధిలో స్థానిక మండల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మండల,జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా మండల జర్నలిస్టులు కృషి చేస్తారని పేర్కొన్నారు.అనంతరం ఉపాధ్యక్షులు చెపూరి విజయకుమార్,బొగ్గుల శివశంకర్,ఎరుపుల భూపాల్లు మాట్లాడుతూ..కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా సమాజ స్థితిగతులపై ప్రజలను చైతన్య పరిచింది జర్నలిస్టులే అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ ఫసియోద్దీన్,గుడ్డి విట్టల్,చేపూరి సాయిబాబు,చుంచు మహేందర్ పాల్గొన్నారు.

# విగ్నేశ్వరుడుని కృపతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి






మున్సిపల్ కమిషనర్ రాజలింగు

**మందమర్రి,సెప్టెంబర్01(సూర్యరేఖ)** ప్రతి ఒక్కరి జీవితంలో ఏర్పడే సకల విఘ్నాలను తొలగించి విగ్నేశ్వరుడుని కృపతో సుభిక్షంగా అందరికీ ఆనందం ఐశ్వర్యం ఆరోగ్యం, సుఖశాంతులు వెల్లి విరిసేలా గణనాథుడు దీవించాలని మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు ఆకాంక్షించారు.పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో ప్రతిష్టించిన వినాయకుని మండపంలో మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు కుటుంబ సమేతంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం కమిషనర్ రాజలింగు మాట్లాడుతూ... విఘ్నాలు తొలగించి విజయాలు చేకూర్చే గణనాథుడి ఆశీస్సులతో మీరు చేపట్టిన ప్రతి పనిలో విఘ్నాన తొలగిపోయి ప్రజలంతా సంతోషంగా ఉండాలని పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు.అనంతరం మహా అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎన్.రాజేశ్వర్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు,పట్టణ ప్రజాప్రతినిధులు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గణనాధున్ని దర్శించుకున్న మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎస్.వెంకటేష్





**రాజేంద్రనగర్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** గణనాధుని కరుణా,కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని మైలార్ దేవ్ పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్‌లోని బృందావన్ కాలనీ బృందావన్ కాలనీ రాజా మండపం,బాబుల్ రెడ్డినగర్ గవర్నమెంట్ స్కూల్,సాయిబాబానగర్ మండపం దగ్గర ఘనంగా స్వాగతం పలికి పూజారులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో అశోక్,శ్రీను భూషణ్, బలరాజ్, కృష్ణ,మండప నిర్వాహకులు స్వాగతం పలికారు. అంతేకాకుండా శ్రీరామ్ నగర్ బాబుల్ రెడ్డి నగర్,వాంబేకాలనీ,రాజీవ్ గృహకల్ప ప్రేమావతి పేట్,వధ ఆ విగేశ్వరుని దర్శించుకొని అన్న ప్రసాదంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాముయాదవ్, రాజేష్ యాదవ్ సూర్యం ఆర్.కె.కుమార్,శ్రీనివాస్ యాదవ్ బలరాజ్ యాదవ్,ఉప్పల్ శ్రీను జగన్ సునీల్ అరవింద్ ఈర్లపల్లి ప్రవీణ్,గుమ్మడి కుమార్ ఈశ్వర్ వెంకటరమణ జగదీష్ జీ.రాజు గురుస్వామి బిఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కుంగ్ ఫూ అండ్ తైక్వాండో 2025 ఛాంపియన్షిప్ లో ఆదిభట్ల శ్రీచైతన్య విద్యార్థికి బంగారు పతకం



**రాజేంద్రనగర్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** గత ఆగస్టు మాసంలో ఇంటర్నేషనల్ ఓపెన్ టు స్పోర్ట్స్ ఆల్ స్టైల్ కరాటే కుంగ్ ఫూతైక్వాండో మార్షల్ ఆర్ట్స్ చాంపియన్షిప్ 2025 బ్రూస్లీస్ జీట్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆఫ్ ఇండియా 24 ఆగష్టు కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం యూసఫ్ గూడ హైదరాబాద్ పోటీలను నిర్వహించారు.వివిధ దేశాల నుంచి ఛాంపియన్షిప్ కి పోటీలో పాల్గొన్నారు. అందులో భాగంగా తెలంగాణ నుండి ఆదిభట్ల శ్రీచైతన్య పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి బి.నితిన్ రెడ్డి ప్రథమ బహుమతిగా బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు.ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల ఏజియం సతీష్ మాట్లాడుతూ.. విద్యార్థులను ఎంతగానో అభినందించారు.పోటీ ప్రపంచంలో ఇలాంటి మరెన్నో విజయాలను సాధించాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు వెంకరెడ్డి,రవీందర్ రెడ్డి,రవితేజ కోఆర్డినేటర్స్ పుల్లారావు,రవి,ప్రిన్సిపల్స్ సతీష్, హుస్సేన్ వైస్ ప్రిన్సిపల్ వాహిని డీన్స్ మహిపాల్ రెడ్డి,సాయికుమార్,ఏఓ వెంకటేశం, ఇస్మాయిల్,ఇంచార్జిలు,ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న వర్రీ లలిత్




**రాజేంద్రనగర్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని నాయకులు వర్రీ లలిత్ అన్నారు. డాక్టర్ బీఆర్అంబేడ్కర్ నగర్ లో వినాయక దర్శనం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ ముడిమల,ఆవుల సుధీర్,దళిత రత్న అవార్డు గ్రహీత గొడుగు సంజీవ,దళిత రత్న అవార్డు గ్రహీత పత్యార నరసింహ,మల్కారం చిమ్మ ఆవుల అజయ్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు.

## గణనాధుని ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి





రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి


**రాజేంద్రనగర్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** గణనాధుని కరుణకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మార్కండేయనగర్,బాబుల్ రెడ్డి నగర్ సాయిబాబానగర్ లక్ష్మిగూడ,నేతాజీ నగర్ శ్రీరామ్ నగర్‌లో వినాయక నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ,అన్నదానం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

## ఘనంగా టిఆర్ఎస్వి నాయకుని జన్మదిన వేడుకలు



**మందమర్రి,సెప్టెంబర్1(సూర్యరేఖ)** పట్టణానికి చెందిన బిఆర్ఎస్వి సీనియర్ నాయకుడు ఆసిఫాబాద్ జిల్లా బీఆర్ఎస్వి ఇంచార్జీ ఎండి ముస్తఫా జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం నిర్వహించిన జన్మదిన వేడుకల్లో బారాసా జిల్లా అధ్యక్షుడు చెన్నూరు మాజీ ఎమ్మెల్యే,మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ సమక్షంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ..విద్యార్థి నాయకుడు ముస్తఫా పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొని పార్టీ బలోపేతానికి,విద్యార్థుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రాజా రమేష్,పట్టణ అధ్యక్షుడు జె రవిందర్ తిరుపతి రెడ్డి,బత్తుల శ్రీనివాస్ వెంకటేష్,మంద వేణుగోపాల్ రెడ్డి,బిఆర్ఎస్ దాని అనుబంధ సంఘ నాయకులు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు మెగా రక్తదాన శిబిరం



**కామారెడ్డి,సెప్టెంబర్01(సూర్యరేఖ)** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నారు.ఉదయం 7 గంటలకు గోల్ హనుమాన్ మందిరంలో ప్రత్యేక అర్చన కార్యక్రమంతో మొదలై 12.30 నిమిషాలకు స్నేహ సొసైటీలో అన్నదాన కార్యక్రమం మధ్యాహ్నం 1.30 నిమిషాలకు మెగా రక్తదాన శిబిరం,2 గంటలకు పుట్టిన రోజు వేడుకలు నిర్వహిస్తున్నట్లు జనసేన పార్టీ జిల్లా ఇంచార్జ్ గుండా సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. జన్మదిన వేడుకలకు మెగా అభిమానులు హాజరై రక్తదాన శిబిరం విజయవంతం చేయాలని ఆయన జనసేన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## ఆర్థిక వనరుల సమీకరణలో నాయకులు..




**కామారెడ్డి,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)**త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో పార్టీలు తమకు పోటీ చేసే అవకాశం కోసం ఎదురుచూస్తూ సందేహంతో ఉన్నప్పటికీ ఇప్పటికే చాలామంది ఆశావాహులు ఆర్థిక వనరుల సమీకరణలో ఉన్నట్లు తెలుస్తోంది.తమ దగ్గర బంధువులు స్నేహితుల వద్ద ఎన్నికల ఖర్చు కోసం భారీగా అప్పు తెచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. కొందరైతే తమకున్న వ్యవసాయ భూములు ఇతర ప్రాంతాల్లో ఉన్న ఓపెన్ ప్లాట్లు ఇంటి స్థలాలు అమ్మేందుకు సిద్ధమవుతున్నారు.ఎన్నికల్లో గెలవాలంటే గతంలో మాదిరిగా ప్రజల్లో ఆదరణ ఉంటేనే సరిపోదని,ఓటరులకు భారీగా తాయిలాలు ఇచ్చేందుకు నోట్లు పంపిణీ చేసేందుకు పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఖర్చు చేసేందుకు పెద్ద మొత్తంలో లక్షల్లో ఖర్చు అవుతుందని ఉద్దేశంతో అంతే మొత్తంలో భారీగా ఆర్థిక వనరులు సమీకరించుకునే పనిలో పడ్డట్లు తెలుస్తోంది. ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తున్న స్థానిక ఎన్నికలపై రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వడివడిగా వేస్తుండటంతో కాంగ్రెస్ పార్టీతో సహా అన్ని రాజకీయ పార్టీలు అలజడి మొదలైంది ఎవరికి వారే ఎన్నికల్లో పోటీ చేసే గెలుపు గుర్రాలకి టికెట్లు ఇవ్వాలని అన్వేషిస్తున్నారు ఇప్పటికే అన్ని పార్టీల దృష్టిలో అభ్యర్థులు ఎవరిని నిర్ణయించాలని విషయంలో కొందరి పేర్లు వారికి సంబంధించిన ఆర్థిక సామాజిక వ్యక్తిగ గుణ గణాల ప్రజల్లో ఆదరణ బలాలు, బలహీనతలు వంటి వివరాలతో కూడిన లిస్టును దాదాపు అన్ని రాజకీయ పార్టీలు రహస్యంగా తెప్పించుకొని వారి వద్ద ఉంచుకున్నారు.

## పారదర్శకంగా పింఛన్ల పంపిణీ నిర్వహించాలి..

ఎంపీడీవో ఎన్.రాజేశ్వర్



**మందమర్రి,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** మండలంలోని గ్రామపంచాయతీలలో తపాలా శాఖల ద్వారా పంపిణీ చేస్తున్న పింఛన్లను పారదర్శకంగా ఎలాంటి అవకతవకలు లేకుండా లబ్ధిదారులకు అందజేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్.రాజేశ్వర్ అన్నారు.పెన్షన్ పంపిణీలో అక్రమాలను నివారించి,అర్హులైన లబ్ధిదారులకు చేయూత పెన్షన్లు అందించేందుకు సామాజిక తనిఖీలు చేపట్టాలని ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని పులిమడుగు గ్రామపంచాయతీ తపాలా శాఖ బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీడీవో తనిఖీ చేశారు.

## టీహెచ్ యూటీఏ అధ్యక్షున్ని సన్మానించిన విద్యార్థి సంఘం నాయకులు



**రాజేంద్రనగర్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** తెలంగాణ హార్టికల్చరల్ యూనివర్సిటీ టీచింగ్ అసోసియేషన్ అధ్యక్షునిగా నూతనంగా డాక్టర్ బి.సాయికృష్ణ నిఖిల్ నియమితులు కావడం సంతోషంగా ఉందని వర్సిటీ విద్యార్థి సంఘం నాయకులు అన్నారు.రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం కూరగాయల పరిశోధన కేంద్రం కార్యాలయంలో ఆయన విద్యార్థి సంఘ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ...డాక్టర్ సాయికృష్ణ నిఖిల్ విశ్వ విద్యాలయానికి ఎంతో సేవ చేయగల సామర్థ్యం గలవారని,ఉపాధ్యాయులు,విద్యార్థుల మధ్య వారధిగా నిలుస్తారని విశ్వవిద్యాలయం అభివృద్ధి దిశగా కొత్త ఆలోచనలతో ముందుకు సాగుతారని వారు విశ్వాసం వ్యక్తం చేశారు.విద్యార్థుల సంక్షేమం పరిశోధన ప్రోత్సాహం,నూతన సాంకేతిక పరిజ్ఞానం విస్తరణ,ఉద్యానవన విద్యా ప్రమాణాల పెంపు వంటి అంశాలలో కొత్త అధ్యక్షుడు ప్రత్యేక దృష్టి సారిస్తారని విద్యార్థి సంఘం నాయకులు ఆకాంక్షించారు.విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘ ప్రతినిధులు,పలు విభాగాల విద్యార్థులు,పరిశోధక విద్యార్థులు పాల్గొని సాయికృష్ణనిఖిల్ కు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీకొండా లక్ష్మణ్ జనవిశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం అధ్యక్షుడు నాగులపల్లి సంగారెడ్డి, సాయికిరణ్,తరుణ్ రెడ్డి,చికిల్ రెడ్డి,సోనీ, తదితరులు పాల్గొన్నారు.

# బారాసా పాలనలో అప్పుడే మంచిగా ఉండే








ఎట్లుండే చెన్నూరు నియోజకవర్గం ఎట్లయ్యింది..
మా గ్రామం నుంచి పోరాటం..
ఫిర్యాదుల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన బాల్క సుమన్

**మందమర్రి,సెప్టెంబర్01(సూర్యరేఖ)** భారతీయ రాష్ట్ర సమితి హయంలో,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో అప్పుడే మంచిగా ఉండే..ఎట్లుండే చెన్నూరు నియోజకవర్గం ఎట్లయ్యింది అంటూ మా గ్రామం నుంచి పోరాటం వినూత్న కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ శ్రీకారం చుట్టారు.ఈ మేరకు సోమవారం జయశంకర్ చౌరస్తా వద్ద చెన్నూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ రాజా రమేష్,పట్టణ అధ్యక్షుడు జె.రవిందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ పాల్గొని అప్పుడే మంచిగ ఉండే అను వినూత్న పైలెట్ కార్యక్రమం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి నేరుగా ప్రజల నుండి ఫిర్యాదుల సేకరణ కార్యక్రమాన్ని పట్టణ నాయకులతో కలిసి బాల్క సుమన్ ప్రారంభించి స్వయంగా మొదటి ఫిర్యాదును నమోదు చేశారు. ఈ సందర్భంగా బాల్క సుమన్ మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికల వేళ, గ్రామాల నుంచే మళ్లీ పోరాటం ప్రారంభించాల్సిన సమయం వచ్చిందని,ఏళ్ల తరబడి సంపాదించుకున్న అభివృద్ధి సంక్షేమం ఆత్మగౌరవం ఇవన్నీ మళ్ళీ తిరిగి పొందాల్సిన అవసరం ఉందని తెలిపారు.ప్రతి ఇంటి, ప్రతి గ్రామం నుంచి ముందుకు వచ్చే గొంతుకల సమావేశంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పైలెట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమం ముందుకు వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంతో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపికైన పట్టణంలో ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి ప్రజల నుండి సమస్యలను అభిప్రాయాలను సేకరించి ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. అప్పుడే మంచిగా ఉండే కార్యక్రమం ద్వారా గ్రామ గ్రామాన గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేపట్టిన రైతు బంధు,రైతు బీమా,కాళేశ్వరం ప్రాజెక్టు కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్,మిషన్ కాకతీయ,మిషన్ భగీరథ, పల్లె ప్రగతి,పట్టణ ప్రగతి,24 గంటల కరెంటు,కేసీఆర్ కిట్,కంటి వెలుగు,ఆసరా పెన్షన్ వంటి నాటి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు.అదేవిధంగా 6గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాన్ని వివరించడంతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చి మరచిన హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగు తుందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ నాయకులు మహిళా నాయకురాళ్ళు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేటలో వినాయక నిమజ్జన ఏర్పాట్లకు పరిశీలన..



**రామాయంపేట,సెప్టెంబర్01(సూర్యరేఖ)** పురపాలక సంఘం రామాయంపేటలో రాబోయే వినాయక నవరాత్రుల నిమజ్జన ఉత్సవాల్లో భాగంగా రెవెన్యూశాఖ,పోలీస్ శాఖ,ఫైర్ శాఖ,మున్సిపల్ శాఖ,ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చౌదరి సుప్రభాత్ రావు అధ్యక్షతన వినాయక నిమజ్జనానికి భారీ ఏర్పాట్లు ముమ్మరంగ కొనసాగుతున్నాయి.నవరాత్రి ఉత్సవాలలో పట్టణంలో భక్తులందరికీ అందుబాటులో త్రాగునీరు సదుపాయం,చెరువు,కుంటల పైన విద్యుత్ దీపాల, వెలుగులతో పాటు కుంటలపైన వినాయక నిమజ్జనానికి భారీ క్రేన్లు,ప్రమాదవశాత్తు ప్రమాదాలు తలెత్తకుండా గజ ఈతగాళ్లు,నిమజ్జన సమయంలో హెల్త్ క్యాంపు సెంటర్,ల ఏర్పాటు,పోలీస్ సిబ్బంది ఫైర్ సిబ్బంది సహాయంతో అందుబాటులో ఉండే విధంగా బందోబస్తుగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. అనంతరం పట్టణంలోని గాంధీ రోడ్డు,సుభాష్ రోడ్డు, ఎస్సీకాలనీ రోడ్డులో మండల తహసిల్దార్ రజనీకుమారి,ఆర్ఐ గౌసుద్దీన్ పట్టణ సీఐ వెంకటరాజగౌడ్,ఎస్ఐ,బాలరాజు,మున్సిపల్ కమిషనర్ దేవేందర్,మున్సిపల్ మేనేజర్, రఘువరన్,కరెంటు,ఏఈ తిరుపతిరెడ్డి,పర్యటించి వినాయక నిమజ్జనానికి,వెళ్లే వాహనాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా చెట్లను విద్యుత్ తీగలను,తొలగించే ఏర్పాట్లు,నేషనల్ హైవే పక్కన ఉన్న సర్వే కుంటను పరిశీలించి..అక్కడ గ్రావెల్ ద్వారా చెరువు వద్ద గుంతల్లో మట్టి తోటి నింపి అక్కడ ఉన్నటు వంటి పొదలను బుష్ కటింగ్ ద్వారా తొలగించిన అనంతరం బ్లీచింగ్ పౌడర్ తో ఆయా ప్రదేశాల అంతట చల్లి శుభ్రపరచారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లాడి వెంకటేష్ పాటిల్,బైరం కుమార్,భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా ఉపాధ్యక్షులు జంగంపల్లి శంకర్ గౌడ్,పోలీస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఘననాథునికి ఘనమైన పూజలు..



**ముస్తాబాద్,సెప్టెంబర్01(సూర్యరేఖ)**గూడెం గ్రామములో ఓం శివ శంకర్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం గణనాథునికి ఘనమైన పూజలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో శివశంకర్ యూత్ అధ్యక్షులు కొల పర్శరాములుగౌడ్,మాజీ ఉప సర్పంచ్,శాడ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి బొప్ప విష్ణు,బాలరాజు,బుసా రవి,గ్రామ భక్తులు,యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ లో ఘనంగా కొనసాగుతున్న గణేష్ నవరాత్రోత్సవాలు





దండాలయ్యా..ఉండ్రాలయ్యా.. మీ అండాదండా ఉండాలయ్యా.. సందడిగా నవరాత్రి వేడుకలు

**రాజేంద్రనగర్,సెప్టెంబర్01(సూర్యరేఖ)**రాజేంద్ర నగర్ సర్కిల్ వ్యాప్తంగా వినాయక నవరాత్రి ఉత్స వాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నా యి.గణపతి బప్పా మోరియా నామస్మరణతో బస్తీలు, కాలనీలుమారు మోగుతున్నాయి. రంగు రంగుల విద్యుత్ కాంతులతో అందంగా అలంక రించిన మండపాల్లో కొలువుదీరిన గణనాథులు విశేష పూజలందుకుంటున్నారు. నవరాత్రి వేడుక లు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తుండటంతో మండపా లన్నీ ఆధ్యాత్మిక శోభతో అలరారుతున్నాయి.ఆరవ రోజైన సోమవారం మండపాల వద్ద అన్నదానాలు హోమ పూజలు నిర్వహించారు.పలుచోట్ల నిర్వహించిన సాంస్కృతి క కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి మార్కండేయనగర్ సాయిబాబానగర్,ఆదర్శ కాలనీ,శివరాంపల్లి ప్రాంతాలలో గణేష్ మండపాల వద్ద భక్తులు అన్నదాన కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మండపా లలో కొలువుతీరిన గణనాథులకు ప్రత్యేక పూజ లు చేసి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలను ప్రారంభించారు. విగ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.గణేష్ నవరాత్రులను ఘనంగా నిర్వహించి ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం చేయాలని నిర్వాహకులకు సూచించారు.గణనాథులను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడికే అర్జున్,మార్కండేయనగర్ కమిటీ సభ్యులు దర్శించుకున్న వారిలో ఉన్నారు.

## 2బీ,హెచ్,కే కాలనీ వినాయకుడికి ఘనంగా పూజలు,అన్నదానం.





**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** జియాగూడ 2బీ, హెఛ్,కే కాలనీ,బీఆర్ అంబెడ్కర్ వెల్ ఫెర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జరిగిన పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసోసియేషన్ చీఫ్ పెట్రన్,బిజెపి అనుబంధ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ మోర్చ మాజీ అధికార ప్రతినిధి సతీష్ బాడ్ల హాజరై పూజలు నిర్వహించి,మహాహారతిలో పాల్గొన్నారు. భారీగా పాల్గొన్న భక్తులకు అన్న ప్రసాద వితరణలో పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో అసోసియే షన్ అధ్యక్షులు నర్సింగ్ రావు,సలహాదారులు శ్రీరాములు జుగల్ కిషోర్ సహా కార్యదర్శి సతీష్ హెుద్కర్,కిశోర్ సింగ్,రామ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను 42 శాతానికీ పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షణీయం

డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు హర్షం



**కామారెడ్డి,సెప్టెంబర్1(సూర్యరేఖ)** బీసీ రిజర్వేషన్లను 42 శాతానికీ పెంచుతూ అసెంబ్లీలో తీర్మానం చేయడంపై డిసిసి అధ్యక్షులు కైలాస శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని బీసీ 42% రిజర్వేషన్ సాధ్యం చేస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు.కేంద్ర ప్రభుత్వం సహకరించుకున్న రాష్ట్రంలో బీసీలకు 42% తోనే ఎన్నికలకు పోతామని ప్రకటించడం సీఎం నిబద్ధతకు నిదర్శనమన్నారు.కామారెడ్డి పట్టణంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి,దాన్ని అమలు చేసే భాగంలో ముందడుగు వేయడంతో బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు.అలాగే సోనియా గాంధీ,రాహుల్ గాంధీ,మల్లికార్జున కార్గే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పీసీసీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మంత్రివర్గానికి శాసనసభ్యులకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనె శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొడుగుల శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంపరి లక్ష్మణ్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చాట్ల రాజేశ్వర్ సబ్బని శంకర్ సర్వర్ కిరణ్,సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ని దర్శించుకున్న టిపిసిసి నేత బండి ప్రభాకర్ యాదవ్ దంపతులు





**బెల్లంపల్లి,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపాలిటీ 13వ వార్డు పరిధిలో టిపిసిసి ఓబిసి స్టేట్ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ దంపతులు పలు గణేశ మండపాలను సందర్శించారు గాంధీనగర్ గణేశ మండలి ఆధ్వర్యంలో నెలకొల్పిన గణనాథుని గంగారాం నగర్ అంగన్వాడి స్కూల్ సమీపంలోని గణేశుడు, ఉంటారాముల బస్తీ,కాల్టెక్స్ ప్రాంతంలోని విద్యానగర్ గణేశ మండపాల్లో నెలకొల్పిన గన్నాదులను సందర్శించి పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని దేవుని ప్రార్థించారు. అనంతరం మండపాల కమిటీ సభ్యులు, బస్తీ పెద్దలు,మహిళలు కలిసి బండి ప్రభాకర్ యాదవ్ దంపతులకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## రోడ్డు నిర్మాణం అభినందనీయం,చిరు వ్యాపారుల జీవనోపాధి కాపాడాలని డిమాండ్

**టిఎన్టియుసి ప్రధాన ప్రధాన కార్యదర్శి టి.మణిరాంసింగ్**



**బెల్లంపల్లి,సెప్టెంబర్01(సూర్యరేఖ)** ప్రజల సౌకర్యార్థం రోడ్ల విస్తరణ,అభివృద్ధి పనులు జరుగుతున్నప్పటికీ,ఆ మార్గంలో ఉన్న చిరు వ్యాపారులు పేద కుటుంబాల జీవనాధారం తీవ్రంగా దెబ్బ తింటోందని టిఎన్టియుసి ప్రధానకార్యదర్శిటి టి.మణిరాంసింగ్ ఆందోళన వ్యక్తం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్రానికి అవసరమైనవే అయినప్పటికీ,వాటి కారణంగా ఆస్తులు కోల్పోతున్న చిన్న వ్యాపారులు, పాదచారులపై ఆధారపడే వ్యాపారుల పరిస్థితి దారుణంగా మారుతోందని ఆయన పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణం ప్రశంసనీయమైనదే అయినప్పటికీ ఆ ప్రభావానికి గురయ్యే వారికి తగిన రక్షణ చర్యలు,ఆర్థిక భరోసా ఇవ్వాలని ఆయన ప్రభుత్వం దృష్టికి విన్నవించారు. చిన్న వ్యాపారులు తమ జీవితాంతం కష్టపడి సంపాదించిన ఆస్థులు ఒక్కసారిగా కూలిపోకుండా, వారికి పునరావాసం పునరుద్ధరణ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...“ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ముందుకు రావాలి రోడ్ల విస్తరణతో పాటు జీవనోపాధి కోల్పోతున్న ప్రజలకు భరోసా కల్పించడం ప్రభుత్వ ధర్మం అభివృద్ధి,ప్రజల ఆత్మగౌరవం రెండూ కలిసే నడవాలి అని తెలిపారు.అదే సమయంలో పౌర సంఘాలు స్థానిక ప్రజాప్రతినిధులు ఈ సమస్యపై చొరవ చూపాలని చిన్న వ్యాపారుల ఆవేదనను అధికారులకు చేరవేయాలని ఆయన కోరారు. రోడ్డు నిర్మాణం సక్రమంగా సాగాలంటే ప్రజల భాగస్వామ్యం అవసరమని,న్యాయం జరిగితేనే ప్రజలు అభివృద్ధి పట్ల విశ్వాసంతో ముందుకు వస్తారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వర్షంలో వృద్ధులకు అండగా నిలుస్తున్న న్యాయవాది,బిజెపి నాయకురాలు నల్లుల సంగీత





**బెల్లంపల్లి,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** ప్రజాసేవలో ఎప్పుడూ ముందుండే బిజెపి నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత తన సేవా కార్యక్రమాలతో మరోసారి అందరి మనసులను గెలుచుకున్నారు.ఇటీవల కురిసిన వర్షాల్లో వృద్ధులు ఇబ్బంది పడుతున్నారన్న సమాచారం అందుకున్న వెంటనే వారిని కలిసిన ఆమె వారికి అవసరమైన సాయం అందించారు.ప్రత్యేకంగా వృద్ధులకు గొడుగులు అందించి వర్షం నుంచి రక్షణ కల్పించడంతో పాటు,అల్పాహారం పంచి వారి ఆకలిని తీర్చారు.ప్రజా సమస్యలను స్వయంగా గుర్తించి,వాటి పరిష్కారం కోసం వెంటనే చర్యలు తీసుకోవడం నల్లుల సంగీత ప్రత్యేకతగా మారింది. అలుపెరగని సేవా తపనతో సాధారణ ప్రజల మధ్య కలసి వారి కష్టాలు పంచుకుంటూ సహాయం చేస్తున్న ఆమెను చూసి స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ప్రజలు మాట్లాడుతూ... “ఇలాంటి నాయకురాలు మాకు ఎప్పటికీ కావాలి, కష్టాల్లో అండగా నిలిచే నిజమైన నాయకత్వం నల్లుల సంగీతలో ఉంది.ఉన్నత పదవులు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం” అని అన్నారు. బెల్లంపల్లిలో ప్రజల హృదయాలను గెలుచుకున్న న్యాయవాది నల్లుల సంగీత, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదిగి,ప్రజల సేవలో కొత్త అధ్యాయాలు సృష్టిస్తారని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## భక్తిశ్రద్ధలకు నిలయం లోటస్ లీఫ్ అపార్ట్మెంట్

### ఘనంగా గణేష్ నిమజ్జనం..



**అందోల్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** సంగారెడ్డి జిల్లా కిష్టారెడ్డిపేటలోని లోటస్ లీఫ్ అపార్ట్మెంట్ లో శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించార.నిమజ్జనం భక్తిశ్రద్ధలు,ఆటపాటలతో చిన్నారుల నృత్యాల మధ్య ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. అపార్ట్మెంట్ కుటుంబ సభ్యులు అందరు కలిసి మెలసి భక్తి పర్వశంతో నిమర్జనం చేశారు.

## పాత పింఛన్ విధానం అమలు చేయాలి..

**బెల్లంపల్లి మున్సిపల్ ఉద్యోగుల**




**బెల్లంపల్లి,సెప్టెంబర్01(సూర్యరేఖ)** బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో సిపిఎస్ విధానంలో ఉద్యోగాల భర్తీ చేయడాన్ని మున్సిపల్ సిబ్బంది తీవ్రంగా వ్యతిరేకించారు.సెప్టెంబర్ 1వ తేదీని పింఛన్ దినోత్సవంగా పాటిస్తున్న సందర్భంగా మున్సిపల్ మేనేజర్ ఎండి మజీద్ మాట్లాడుతూ... సిపిఎస్ విధానం రద్దు చేసి పాత ఓపీఎస్ పింఛన్ విధానాన్ని తిరిగి అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నియామకాల్లో పాత పింఛన్ విధానాన్ని అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఉద్యోగుల ఆర్థిక భవిష్యత్తు రక్షణ కోసం పాత విధానం తప్పనిసరిగా అవసరమని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభు పూజారి కుటుంభసభులతో విగ్నేశ్వరుడి నిమజ్జనం..



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** కార్వాన్ జాఫర్ గూడలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి రాజమాత అహల్యాబాయి హెూల్కర్ గణేష్ మండపం విగ్నేశ్వరుడికి బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యాలయ సహా కార్యదర్శి ప్రభు పూజారి కుటుంభసభులతో కలసి భక్తి పూర్వకంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ట్యాంక్ బండ్ లోని హుసేన్ సాగర్ లో విగ్నేశ్వరుడిని నిమజ్జనం గావించారు.ఈ కార్యక్రమంలో ప్రభు పూజారి తనయుడు శివశంకర్ పూజారి,పంతులు అఖిలేష్,అవినాష్ తదితరులు నిమజ్జన వేడుకల్లో పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించడంలో ప్రభుత్వం విఫలం..

**రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకోవడం సిగ్గు చేటు..**
**కొల్చారం బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షుడు**
**తుంకులపల్లి సంతోష్ రావు**



**కొల్చారం,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని రైతు ప్రభుత్వం అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం రైతులకు యూరియా అందించడంలో పూర్తిగా విఫలం అయ్యిందని కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు తుంకులపల్లి సంతోష్ రావు అన్నారు.ఈ సందర్బంగా యూరియా కోసం పడిగాపులు కాసే పరిస్థితి వచ్చిందని,చెప్పులు,ఆధార్ కార్డ్స్ వరుసలో పెట్టి యూరియా తీసుకోవాల్సిన పరిస్థితి ఉందని, ఉదయం నుండి రాత్రి వరకు ఉన్నా యూరియా దొరుకుతుందో లేదో అనే భయం రైతుల్లో ఉందని ఆరోపించారు.రాష్ట్రమంతా యూరియా కోసం రైతులు రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేయాల్సిన దుస్థితి వచ్చిందని,సకాలంలో యూరియా దొరకక మెదక్ జిల్లా కొల్చారం మండలంలో సొసైటీలో ఇంత ఘోర పరిస్థితి ఎప్పుడు జరగలేదని సంతోష్ రావు అన్నారు.జిల్లా సంబంధిత అధికారులు స్పందించి వెంటనే కొల్చారం మండలానికి యూరియా వచ్చేలా చూడాలని సంతోష రావు విజ్ఞప్తి చేశారు.

# విఘ్నాలను తొలగించి,విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడు

ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ)

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** జియాగూడ డివిజన్ లోని భరత్ నగర్ కాలనీ భరత్ నగర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వాహకులు భక్తి శ్రద్ధలతో మధ్యాహ్నం గణేశ హవనం శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మిత్ర అసోసియేట్స్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఉమ్మడి రాష్ట్ర ఎస్సీ సేల్ మాజీ చైర్మన్ ఆయిందాల కృష్ణ (మిత్రకృష్ణ) పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్ర మాట్లాడుతూ...విఘ్నాలు తొలగించి విజయాలను దరిచేర్చేవాడు వినాయకుడని,అందుకే దేవుళ్లలో మొదటి పూజలు అందుకునే ఆదిదేవుడుగా కొలుస్తారని అన్నారు. దేవగణాలకు అధిపతి కాబట్టి గణపతిగా పూజలు అందుకుంటున్నారని,సకల లోకాల సర్వ జనులకు శుభాలు కలిగించే బొజ్జ గణపయ్య పండుగను



వినాయక చవితిగా అందరం ఘనంగా జరుపుకుంటున్నామని తెలిపారు. సాయంకాలం పలు మండపాలలో పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి అన్న ప్రసాదం వితరణ గావించారు.ఈ కార్యక్రమంలో భరత్ నగర్ యూత్ అసోసియేషన్



వివేక్ సింగ్,శ్రీకాంత్, శ్యామ్ కృష్ణ,శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి,విశాల్ సింగ్ దీపక్ మధు రాహుల్ తేజ ఆకాష్ పవన్ చందు సతీష్ సోను అమిత్ అమన్,విజయేందర్ తదితరులు భారీగా పాల్గొన్న భక్తులకు సేవలందించారు.

# బిజెపిలో చేరిన తెలంగాణ మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్









**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రాంచందర్ రావు సమక్షంలో తెలంగాణ మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ బిజెపిలో చేరారు.తెలంగాణ మాజీ బీసీ కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ ను స్వాగతం పలికి పార్టీ కండువా కప్పి,పుష్ప గుంచం అందజేసి బిజెపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వికసిత్ భారత్,వికసిత్ తెలంగాణే లక్ష్యంగా నిబద్ధతతో ముందుకు సాగుతున్న పార్టీని బలోపేతం చేయడం కోసం పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీలు డాక్టర్ కె. లక్ష్మణ్ డాక్టర్ ఆర్.కృష్ణయ్య ఎమ్మెల్సీలు అంజి రెడ్డి,మల్క కొమరయ్య ఎమ్మెల్యేలు పాయల్ శంకర్ పాల్వాయి హరీష్ బాబు,ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త రామారావు,పవార్ పాటిల్ మాజీ ఎంపీ సీతారాంనాయక్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు,తదితర పలువురు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో వినాయకుల నిమజ్జనం కోసం ఏర్పాటుచేసిన కృత్రిమ కొలను వినియోగించుకోవాలి






**రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి తవిడబోయిన గిరిబాబు**

**ఉప్పల్,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** రామంతపూర్ డివిజన్ లో గాంధీనగర్ క్రింది వైపు 100 ఫీట్ రోడ్స్ కు ఆనుకొని వినాయక నిమజ్జనం కోసం ఈహెచ్ఎంసి కొత్తగా కృత్రిమంగా ఏర్పాటు చేసిన కొలనును రామంతపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తవిడబోయిన గిరిబాబు సోమవారం పరిశీలించారు.ఈ సందర్భంగా అక్కడ ఉన్న జిహెచ్ఎంసి సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకొని కృత్రిమ కొలనును రామంతపూర్లో గణపతి నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన 5 ఫీట్లలోపు వినాయక మండపాలను నిమజ్జనం చేయడానికి రామంతపూర్ ప్రజలను ఉపయోగించుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏబ్లాక్ జనరల్ సెక్రెటరీ సుర్వి మురళిగౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బోజు బిక్షపతిచారి టి.ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# పదోన్నతి కాపీలను అందజేసిన ఇంచార్జి జిఎం విజయ్ ప్రసాద్

**మందమర్రి,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)**ఏరియా జనరల్ మేనేజర్ కార్యాల యంలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ క్యాడర్ స్కీం ద్వారా సీనియర్ అసిస్టెంట్గా పదోన్నతి (ప్రమోషన్)పొందిన ఉద్యోగుల కు ఇంచార్జి జిఎం విజయ్ ప్రసాద్ ఆఫీస్ ఆర్డర్స్ కాపీలను అందజేశారు. సోమవారం మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఇన్చార్జి జనరల్ మేనేజర్ విజయ్ ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో క్యాడర్ స్కీం పదోన్నతి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్. శ్యాంసుందర్,డీజీఎం



ఎఫ్ ఎ ఆర్.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్,సీనియర్ పిఓ వంశీ,ఏఐటీయూసీ జిఎం కార్యాలయ ఫిట్ సెక్రెటరీ గీతిక,కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఈనెల 7న సంపూర్ణ చంద్రగ్రహణం..

**ఈనెల 6వ తేదీనే వినాయక నిమర్జనం పూర్తి చేయాలి..**

**బిజెపి జాతీయ కౌన్సిల్ మెంబర్ బండారి రాధిక**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** సెప్టెంబర్ 7న సంపూర్ణ చంద్రగ్రహణం ఉన్నందున వినాయక విగ్రహాల నిమర్జనం 6వ తేదీన పూర్తిచేయాలని భారతీయ జనతా పార్టీ జాతీయ కౌన్సిల్ మెంబర్ బండారి రాధిక మండపాల నిర్వాహకులకు హితవుపలికారు.ఈ సందర్భంగా బండారి రాధిక మాట్లాడుతూ...సెప్టెంబర్ 7వ తేది భాద్రపద శుక్ల పౌర్ణమి ఆదివారం రోజున రాహుగ్రస్త సంపూర్ణ చంద్రగ్రహణం,ఈ గ్రహణం భారతదేశం అంతటా కనిపించునున్నదని తెలిపారు.గ్రహణం ప్రారంభ కాలం(స్పర్శకాలం)రాత్రి 9 గంటల 56ని.లకు,గ్రహణ మధ్యకాలం..రాత్రి 10.59ని,గ్రహణ మోక్ష కాలం రాత్రి 01-26ని, ఆద్యంతం మొత్తం గ్రహణ పుణ్యకాలం 3.30ని.లని,ఈ గ్రహణం శతభిష పూర్వాభాద్ర నక్షత్రముల యందు సంభవించుట వలన శతభిష పూర్వాభాద్ర నక్షత్ర జాతకులు,కుంభరాశి వారు ఈ గ్రహణం చూడరాదని బండారి రాధిక సూచించారు.

**నిత్య భోజన ప్రత్యాబ్దికములు..**

పౌర్ణమికి సంబంధించిన ఆబ్దికం మధ్యాహ్నం 1.30 లోపు నిర్వర్తించవలెనని ఆరోజు రాత్రి భోజనం చేయరాదు అని తెలిపారు.గ్రహణ అనంతరం మరుసటి రోజు యథావిధిగా శతభిష,పూర్వాభాద్ర నక్షత్రము వారు,కుంభరాశి వారు పాలు,బియ్యం,వెండి నాగపడిగ,చంద్ర బింబం దక్షిణ సహితముగా దానం గ్రహణ శాంతి చేసుకోవలెనని బండారి రాధిక సూచించారు.

## ఈనెల 3,4,8,9,10 తేదీల్లో వ్యవసాయ,వ్యవసాయ అనుబంధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం రెండవ విడత సంయుక్త కౌన్సిలింగ్..



**రాజేంద్రనగర్,సెప్టెంబర్ 01 (సూర్యరేఖ)** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం,పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ విశ్వవిద్యాలయాల పరిధిలోని వివిధ వ్యవసాయ వ్యవసాయ అనుబంధ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ఈ నెల(సెప్టెంబర్)3,4,8,9, 10 తేదీల్లో రెండవ విడత సంయుక్త కౌన్సిలింగ్,ను నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్. విద్యాసాగర్ ప్రకటించారు. రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఈనెల 3,4,8,9, 10 తేదీల్లో ప్రతిరోజూ ఉదయం 10 గంటలకి ఈ రెండవ విడత కౌన్సిలింగ్ జరగనుందని ఆయన తెలిపారు. ఈ కౌన్సిలింగ్ కు సంబంధించిన పూర్తి వివరాల కోసం విశ్వవిద్యాలయం వెబ్ సైట్ ను సందర్శించవచ్చని డాక్టర్ జి.ఇ.సి.హెచ్.విద్యాసాగర్ సూచించారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ సెప్టెంబర్01(సూర్యరేఖ)**గణేష్ నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ఉప్పల్ డివిజన్ లో పలు కాలనీలలో ఏర్పాటు చేసినా గణనాథులను ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ...

విఘ్నాలను తొలగించే ఆ విఘ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలిపారు. ఉప్పల్,హబ్సిగూడ డివిజన్,లో ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు సోమ్ బాలమణి నివాసంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం,పద్మావతికాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, భారత్ నగర్ న్యూశాంతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆకారపు అరుణ్ వెంకట్ రెడ్డినగర్ హబ్సిగూడ డివిజన్ లో ఏర్పాటు చేసిన మండపాలను సందర్శించి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో రజిత పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్




**ఉప్పల్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిల్కానగర్ డివిజన్లోని పలు కాలనీలు, బస్తీల్లోని పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు. అనంతరం అన్న దాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. వినాయక మండపాల నిర్వాహకులు ఏమైనా సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,వినాయక మండపాల నిర్వాహకులు బస్తీ వాసులు, అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 45 ఫిర్యాదులు..




**నారాయణపేట,సెప్టెంబర్01(సూర్యరేఖ)** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధా న్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సిక్తపట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ప్రజావాణి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఛాంబర్లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 45 దరఖాస్తులు అందాయి.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్.శ్రీను,ట్రైని కలెక్టర్ ప్రణయ్ కుమార్,లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను పెండింగ్ లో పెట్టకుండ ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ ఫీల్డ్ విజిట్ చేయాలని,సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి పంటకు ఆవు పెరుగుతో మంచి సూక్ష్మ పోషకాలు..

రైతు రత్నగారి రాజేశ్వర్ రెడ్డి



**నిజాంపేట,సెప్టెంబర్01(సూర్యరేఖ)**ఆవు పెరుగుతో వరి పంటకు మంచి సూక్ష్మ పోషకాలు లభిస్తాయని నిజాంపేట మండలం కల్వకుంట గ్రామ రైతు రత్నగారి రాజేశ్వర్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రకృతి వ్యవసాయంలో ఒక ఎకరం వరి ఫర్టిలైజర్ వాడకుండా 5 కిలోల ఆవు పెరుగు ఒక లీటరు గోమూత్రము 100 గ్రాములు ఇంగువ అద్దకిలో బెల్లము నిల్వ ఉంచిన ఐదు రోజులు పెరుగు ఇవన్నీ కలిపి 200 లీటర్ల డ్రమ్ములో కలిపి పుల్లటి మజ్జిగ తయారు చేసి వరికి స్ప్రే చేసుకున్నట్లయితే వరి తెగుళ్ల నివారణతో పాటు పచ్చదనంగా మారుతుందని,అలాగే పెరుగులో సూక్ష్మ పోషకాలు బాగా లభిస్తాయన్నారు.

# అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలి





**ఆస్పిరేషన్ నర్వ బ్లాక్ పై సమీక్షించిన కలెక్టర్**

**నారాయణపేట,సెప్టెంబర్01(సూర్యరేఖ)** అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహిస్తేనే ప్రగతి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు.శాఖల వారీగా ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని చెప్పారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో యాస్పిరేషన్ నర్వ బ్లాక్ పై జిల్లా అధికారులు,నర్వ మండలానికి చెందిన అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మార్గదర్శకత్వంలో ఉత్తమ పద్ధతుల చర్చ,వినూత్న ప్రాజెక్టు ప్రతిపాదన సమర్పణ సమావేశం నిర్వహించారు.కీలక పని తీరు సూచికల సంతృప్తత కోసం,ఇన్క మిటీని మెరుగుపరచడానికి నర్వ బ్లాక్లో అమలు చేయడానికి వినూత్న ఆలోచనలను సమర్పించాలని జిల్లా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.నర్వ మండలంలో రైతుల ఆదాయం పెంపుదల చేసే ఆలోచనలు స్వయం సహాయక సంఘాల మహిళలకు జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులు.నీటి సంరక్షణ పద్ధతులు పాడి ప్రాజెక్టులు సమర్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈనెల 3న,నీతి అయోగ్ సీఈవోతో వీడియో కాన్ఫరెన్స్ ఉందని అంతలోపు వినూత్న ప్రాజెక్టు ప్రతిపాదనలను శాఖల వారీగ సంబంధిత అధికారులు పంపించాలని కోరారు.ఈ నెల5న డీపీఆర్ ను పంపించాల్సి ఉంటుందని ఆమె చెప్పారు. ఇటీవలే నర్వ ఆస్పిరేషన్ బ్లాక్ కు సంబంధించి నీతి అయోగ్ అవార్డు అందుకున్న విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. సమావేశంలో అంతకు ముందు అసిస్టెంట్ కలెక్టర్ ప్రణయ్ కుమార్ ఆరోగ్యం పోషకాహారం విద్య,వ్యవసాయం అనుబంధ రంగాలలో జిల్లా కలెక్టర్లు అమలుచేస్తున్న ఉత్తమ పద్ధతులను వివరించారు.అలాగే బేసిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మరియు సోషల్ డెవలప్మెంట్ సెక్టార్లో అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను ఆయన వివరించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో శైలేష్ కుమార్,హౌసింగ్ పీడీ శంకర్ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ పిఆర్ఈఈ హీర్యా నాయక్,డీఈవో గోవిందరాజులు,జిల్లా మత్స్యశాఖ అధికారి రెహమాన్,మిషన్ భగీరథ డీ.ఈ.రంగా రావు జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి,నర్వ ఎంపీడీఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల ముందస్తు అరెస్టులు..




**నిజాంపేట,సెప్టెంబర్01(సూర్యరేఖ)** మండల కేంద్రంలో సోమవారం పోలీసులు ఆశ వర్కర్లను ముందు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆశ వర్కర్లకు చాలీచాలని జీతాలతో జీవనం గడుపుతున్నామని,జీతాలను పెంచాలనే విషయంలో చలో కమిషనరేట్ ముట్టడికి బయలుదేరుతున్న తరుణంలో పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం దారుణం అన్నారు.ప్రభుత్వం ఇకనైనా ఆశ వర్గాలకు న్యాయం చేయాలని ప్రభుత్వానికి వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు బండారి లక్ష్మి, కొమ్మట బాలమణి,ఉన్నారు.

## నాలుగో అంతస్తు నుంచి వ్యక్తి కింద పడి తీవ్ర గాయాలు..



**నిజాంపేట,సెప్టెంబర్01(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందిగామ గ్రామంలో నిర్మాణంలో ఉన్న చర్చి వద్ద సోమవారం ప్రమాదం జరిగింది. నిజాంపేటకు చెందిన మేస్త్రీ మాసుల రాజు నాలుగో అంతస్తు నుంచి జారి కిందపడ్డారు.ఈ ప్రమాదంలో ఆయన రెండు కాళ్లు విరిగిపోయాయి. తీవ్ర గాయాలైన రాజును స్థానికులు గమనించి వెంటనే ప్రైవేటు వాహనంలో ఆసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.


## వర్షానికి నష్టపోయిన పొలాలను సందర్శించిన వ్యవసాయ అధికారి



**నిజాంపేట,సెప్టెంబర్01(సూర్యరేఖ)**మండల పరిధిలోని చల్మెడ గ్రామంలో భారీ వర్షాలకు ముంపుకు గురి అయిన వరి పంట పొలాలను సోమవారం మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి సందర్శించారు.భారీ వర్షాల కారణంగా వరి పంట పొలాలలో ఇసుక మేటలు వేశాయన్నారు.పలుచోట్ల వరి పంట మొక్కజొన్న పంట నేల కొరగాయనిన్నారు.పంట నష్టపోయిన వివరాలను ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రీలత,రైతులు పాల్గొన్నారు.

## మల్లాపూర్ డివిజన్ ఎస్.వి.నగర్ కాలనీ వాసులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కప్పర సాయిగౌడ్







**ఉప్పల్,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎస్.వి.నగర్ కాలనీ ప్రధాన రహదారి మధ్య చెట్లు ఉండడంతో కాలనీవాసులు అనునిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీవాసులు తమ ఎదుర్కొంటున్న సమస్యను మల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయికిరణ్ గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు.సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారు.సమస్యను పరిష్కరించిన కప్పరా సాయికిరణ్ గౌడ్,కు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...డివిజన్ ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

# వరద సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం






**వరద నష్టం అంచనాలు వేగంగా జరగాలి..**
**తాత్కాలిక మరమ్మత్తుల ద్వారా రవాణాను పునరుద్ధరించాలి..**
**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**రామాయంపేట,సెప్టెంబర్01(సూర్యరేఖ)** సోమవారం టేక్మాల్ మండలం వెంకటాపూర్ గ్రామంలో భారీ వర్షాలు,వరద ఉధృతికి దెబ్బతిన్న రోడ్డు మరియు పంట పొలాలను సంబంధిత పంచాయతీరాజ్ ఈ.ఈ నరసింహులు,రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో భారీ నుండి అతి భారీ వర్షాలు పడటం వల్ల ప్రకృతి విపత్తుల నేపథ్యంలో భారీ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని,రోడ్లు కల్వట్లు,కాజ్వేలు కోతకు గురై రవాణా స్తంభించిందని,యుద్ధ ప్రాతిపదిక తాత్కాలిక మరమ్మతులు చేపట్టి రవాణాను పునరుద్ధరించే పనిలో ఉన్నామన్నారు. శాశ్వత మరమ్మతులు,పంట నష్టాన్ని కూడా అంచనా వేస్తున్నామని నివేదికలు ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందన్నారు.

# 15 వ్యవసాయ ఆధారిత అంకుర సంస్థలకు బహుశా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుర్తింపు పత్రాలు జారీ






**ఆకుకూరల సాగుకి రోబోల తోడ్పాటు..**
**మానవ రహిత వ్యవసాయ లక్ష్యసాధనలో తొలి అడుగు..**
**ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

**రాజేంద్రనగర్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** పిజెటిఎయు పరిధిలోని అగ్రి హబ్ ఇన్నోవేషన్ సెంటర్లో సోమవారం15 వ్యవసాయ ఆధారిత అంకుర సంస్థలకు గుర్తింపు పత్రాలని ఉపకుల పతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అందజేశారు.ఈ సంస్థలు పిజెటిఎయు అగ్రి హబ్ ఇన్నోవేషన్ సెంటర్ లో విజయవంతంగా సాంకేతిక శిక్షణ పూర్తి చేసుకున్నాయి.అగ్రి హబ్ తరఫున ఇప్పటికి సుమారు 150 అంకుర సంస్థలకు నాబార్డ్ సహాయంతో తోడ్పాటు నందించామని జానయ్య వివరించారు.ఇందులో భాగంగా కూరగాయల సాగులో మానవ ప్రమేయం తగ్గించి రైతులకు తోడ్పాటు అందించేందుకు ఇంజనీరింగ్ విద్యార్థులు ఆవిష్కరించిన రోబోని అల్దాస్ జానయ్య ఈ కార్యక్రమంలో లాంఛనంగా ప్రారంభించారు. అలాగే గ్రామీణ యువత అభ్యుదయ రైతులకు చేయూతనందించే కార్యక్రమంలో భాగంగా నాబార్డ్ ఆర్థిక సహకారాన్ని ఆరుగురికి అందజేశారు. అంతేకాకుండా మరో రెండు అంకుర సంస్థలకు ఒక్కొక్క దానికి రూ.40 లక్షల చొప్పున ఆర్థిక సాయం వ్యవసాయ విశ్వవిద్యాలయం అగ్రి హబ్ ద్వారా అందజేశారు.2047 నాటికి భారతదేశాన్ని వికసిత భారత్‌గా రూపొందించాలన్న లక్ష్యంతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికాబద్ధంగా పనిచేస్తున్నాయని అల్దాస్ జానయ్య అన్నారు.ఆ వికసిత్ భారత్ సాధనలో వ్యవసాయానిది కీలకపాత్ర అని ఆయన స్పష్టం చేశారు. దేశ సంపద మూలాలు ఈనాటికీ గ్రామీణ భారతంలో,వ్యవసాయ రంగంలోనే కేంద్రీకృతమై ఉన్నందున ఈ రంగాలకి పెద్దపీట వేసి వ్యవసాయంతో పాటు వ్యవసాయ పరిశ్రమలు, వ్యవసాయ ఆధారిత అంకుర సంస్థలను పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని జానయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా నాబార్డ్ డిజిఎం దీప్తి,మేము హబ్ ప్రతినిధి సీత, పిజెటిఎయు రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఇ.సి.హెచ్.విద్యాసాగర్,ఎజి హబ్ ఎండి జి.వెంకటేశ్వర్లు,వివిధ అంకుర సంస్థల ప్రతినిధులు విద్యార్థులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# హబ్సిగూడ,రామాంతపూర్ డివిజన్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** గణేష్ నవరాత్రుల సందర్భంగా హబ్సిగూడ రామంతాపూర్ డివిజన్లో ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ఆధ్వర్యంలో వెంకట్ రెడ్డినగర్ లో శివశక్తి ఫ్రెండ్స్ శ్రీనివాస్ పురం,రామంతాపూర్,ఆర్టీసీకాలనీ రామంతాపూర్ వేగా టీమ్ భవానినగర్ శారదనగర్ మిట్టుగౌడ్ స్ట్రీట్ నంబర్ 8 స్నేహపూరి కాలనీ,రామాంతపూర్ శ్రీరామణపురం, రాగవేందర్,సంతోష్ వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గాంధీనగర్ సత్యనగర్ రామంతాపూర్ బాగాయత్ ఇందిరానగర్ పూస సత్తయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినా గణనాధులను ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విఘ్నాలను తొలగించే ఆవిఘ్నేశ్వరుడీ ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ ఆయు ఆరోగ్యాలు మరియు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని వారు కోరుకున్నట్లు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో వల్లపు శ్రీకాంత్ యాదవ్ నామ్ రాజీరెడ్డి సందీప్ సతీష్ గౌడ్ ధర్మనాయక్,జంగయ్య,ముత్యాల్లా బాబు భాస్కర్ షాగా శ్రీధర్,బుల్లెట్ అశోక్,సచిన్,వాసు నాయక్ నాగ మల్లయ్య,కె.స్వామి,జి స్వామి,కిరణ్,కశ్మల్లా శంకర్,బాలాజీ,రామకృష్ణ కాంగ్రెస్ నాయకులు, వినాయక మండప సభ్యులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిని పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి తండ్రి చంద్రారెడ్డి మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి ముందస్తు ఏర్పాట్లు..



**రామాయంపేట,సెప్టెంబర్1(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో వినాయక నిమజ్జన కార్యక్రమం సాఫీగా జరిగేలా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు.పట్టణంలోని గాంధీ రోడ్,సుభాష్ రోడ్,ఎస్సీకాలనీ రోడ్ లో పర్యటించి నిమజ్జన యాత్రలో పాల్గొనే వాహనాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఏర్పాట్లు చేశారు.ఈ సందర్భంగా రహదారుల పక్కన అడ్డుగా ఉన్న చెట్లు,కరెంటు వైర్లు తొలగించేందుకు సంబంధిత శాఖల సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పర్యటనలో కమిషనర్ ఎం. దేవేందర్ ఎస్సై బాలరాజు,కరెంటు ఏఈ తిరుపతి రెడ్డి,నాయకులు సుప్రభాతారావు తో పాటు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం..



**నిజాంపేట,సెప్టెంబర్01(సూర్యరేఖ)** మిలాద్ ఉన్ నబీ పండుగ వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని నిజాంపేట ఎస్ఐ రాజేష్ అన్నారు.ఈ మేరకు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో ముస్లిం మతపెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మిలాద్ ఉన్ నబీ పండుగ, వినాయక నిమజ్జనం రోజున వస్తున్నందున పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజీజ్,ఇక్బాల్,తలహా ఆజ్గర్ మోహిన్ తదితరులు ఉన్నారు.

## గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో పాల్గొన్న గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్



**ఉప్పల్,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)**గణపతి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా ఉప్పల్ నియోజకవర్గంలోని పలు డివిజన్లలో నిర్వహించిన అన్నదానం నిమజ్జన కార్యక్రమాల్లో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.న్యూభవానినగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ స్వామి వివేకానందనగర్ కాలనీ ఫేజ్-2, హనుమాన్ టెంపుల్, కేఎల్.రెడ్డి నగర్ కాలనీ బ్రహ్మపురి కాలనీ,ఛత్రపతి శివాజీ యూత్,న్యూ భవానినగర్ కాలనీ,కింగ్స్ ఫ్రెండ్స్,నాచారం,స్వామి వివేకానందనగర్ కాలనీ,గోల్డెన్ యూత్ క్లబ్,నాగలక్ష్మి నగర్,చిల్కనగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపంలో గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదానం,నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైతన్నలు యూరియా కోసం ఒకవైపు తిప్పలు పడితే

**స్థానిక ఎన్నికల కోసం ప్రభుత్వం కసరత్తు..**
**ఇదేనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన..**
**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్..**





**కొల్చారం,సెప్టెంబర్01(సూర్యరేఖ)** రైతన్నలు వరి పంటలు వేసే రెండు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు వారు పొలాలకు చల్లుదామంటే యూరియా దొరకక కాలయాపన చేస్తున్నారు. ప్రభుత్వం ఒకవైపు స్థానిక ఎన్నికల కోసం కోడ్ చేస్తామని చెప్తున్న ప్రభుత్వం,రైతుల గురించి యూరియా మందు పంపిణీ చేస్తామన్న సోయి లేదని రైతులు తీవ్ర అగ్రహ వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...ఒకవైపు రైతన్నలు యూరియా కోసం నాన్న తిప్పలు పడుతుంటే స్థానిక ఎన్నికల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయాస పడుతుంది. రైతులు యూరియా మందు కోసం నరకయాత్ర అనుభవిస్తున్నారని,ముందు రైతులకు యూరియా సరఫరా చేయాలని ముత్యం ప్రవీణ్ కుమార్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.సొసైటీల వద్ద రైతులు ఉదయం నాలుగు గంటల నుంచి గంటల తరబడి వేచి చూస్తున్నారు.అయినప్పటికీ కొల్చారం మండలంలో యూరియా ఇబ్బంది చాలా ఉందని, తెలిసినప్పటికీ కూడా జిల్లా అధికార యంత్రాంగం ఏం చేస్తున్నారని రైతులు వారిపై దుమ్మెత్తి పోస్తున్నారు.మా కళకళ అధికారులకు ముట్ట ఇంత గోస ఎప్పుడు రాలేదు.అని సొసైటీల దగ్గర కూసున్న మహిళలు పురుషులు వారి ఆవేదనను వెళ్ళబోసుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి కొల్చారం మండలానికి యూరియా తెచ్చే విధంగా చూడాలని ప్రవీణ్ కుమార్ అన్నారు.

## వినాయకుడి కృప కటాక్షలు ప్రజలందరిపై ఉండాలి..

**కార్పొరేటర్ బోహిని దర్శన్.**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)**జియాగూడ డివిజన్ లోని ఇమామ్ పూర్ నవ భారత సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 18 అడుగుల భారీ గణపతి పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా జియాగూడ కార్పొరేటర్ బోహిని దర్శన్,అతిధిగా నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ,సుధాకర్ పాటిల్,లు హాజరై ప్రత్యేక పూజలు,హారతి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా బోహిని దర్శన్ మాట్లాడుతూ...గణేష్ భాగవంతుడి కృపా కటాక్షలు ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.పూజ,సేవాకార్యక్రమంలో సంఘం ప్రతినిధులు డి.సంతోష్ కుమార్,జి.వినయ్ కుమార్,వై.జస్వంత్ కుమార్,ఎం.మహేష్ బాబు,జి.మహేందర్, సి.సత్యనారాయణ,దాసరి ధనరాజ్,బీజేపీ సీనియర్ నాయకులు అన్ను యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

## నేలకొరిగిన మొక్కజొన్న పంట..



**నిజాంపేట,సెప్టెంబర్01(సూర్యరేఖ)**మండల పరిధిలోని నందిగామ గ్రామానికి చెందిన భాజా తిరుమల్ యొక్క మొక్కజొన్న పంట భారీ వర్షాలకు నేల కొరగడం జరిగింది.ఆరుగాలం శ్రమించి పండించిన మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో పంట పూర్తిగా నష్టపోయిందని ఆవేదన గురయ్యాడు.ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని బాధితుడు వేడుకున్నాడు.

# వరద బాధితులకు విశ్వహిందూ పరిషత్ సాయం





**రామాయంపేట,సెప్టెంబర్01(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలో ఇటీవల జరిగిన వరదల కారణంగా అనేక ఇళ్లలోకి వరద నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ నేపథ్యంలో బాధితులను ఆదుకోవడం కోసం విశ్వహిందూ పరిషత్ ముందుకొచ్చింది.నగరంలో అత్యంత నష్టపోయిన 50 కుటుంబాలను గుర్తించి, పూరిగుడిసెలో నివసిస్తున్న నిరుపేదలకు టార్పాలిన్ కవర్లు అందించారు.అదేవిధంగా 50 కుటుంబాలకు ఆహార కిట్లను కూడా పంపిణీ చేశారు.ఈ సేవా కార్యక్రమాన్ని అఖిల భారతీయ అధికారి శ్రీరామరాజు రాష్ట్ర సహకార దర్శి రమేష్ చేతుల మీదుగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పబ్బ సత్యనారాయణ,విభాగ్ సంఘటన కార్యదర్శి పుట్టి మల్లేశం,జిల్లా కోశాధికారి ఎర్రం ముత్యాలు,జిల్లా మాతృశక్తి సంయోజిక అనంత లక్ష్మి,చంద్రకళ, ప్రఖండ అధ్యక్షులు తాటిపల్లి శ్రీనివాస్,గబ్బుల వెంకటేష్,మాణిక్ రేవంత్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాయంపేటలో వినాయక నిమజ్జనం ఏర్పాట్లు..



**రామాయంపేట,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** రామాయంపేట మున్సిపల్ పట్టణంలో జరగబోయే వినాయక నిమజ్జనానికి అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.పట్టణంలోని నేషనల్ హైవే పక్కన ఉన్న సర్వే కుంటను అధికారుల బృందం పరిశీలించారు.తహసీల్దార్ రజనీకుమారి మున్సిపల్ కమిషనర్ దేవేందర్,సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరాజా గౌడ్,ఎస్సై బాలరాజు,మున్సిపల్ మేనేజర్ రఘువరన్,కరెంటు ఏఈ తిరుపతిరెడ్డి తదితర అధికారులు కలిసి చెరువు వద్ద ఏర్పాట్లను పర్యవేక్షించారు. నిమజ్జనం జరిగే ప్రదేశంలో గ్రావెల్ వేసి మట్టి తోటి నింపి పరిశుభ్రంగా తయారు చేయడంతో పాటు బుష్ కటింగ్ ద్వారా పొదలను తొలగించారు. అలాగే భక్తుల ఆరోగ్య రక్షణ కోసం బ్లీచింగ్ పౌడర్ ప్రదేశం అంతటా చల్లారు.నిమజ్జనం రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంట్లు,విద్యుత్ అలంకరణ,త్రాగునీటి వసతి,హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు.

## గణేష్ నిమజ్జన కొలను పరిశీలించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకటరావు



**ఉప్పల్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో రామంతపూర్ డివిజన్లోని కేసీఆర్ నగర్ లో ఏర్పాటుచేసిన నిమజ్జన కొలను (బేబీపాండ్)రామంతపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణివెంకట్రావు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. జిహెచ్ఎంసి ఏర్పాటుచేసిన కొలనులో గణేష్ నిమజ్జనాలను చేయాలని సూచించారు. మండపాల నిర్వాహకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా కార్పొరేటర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఉలుగొండ నారాయణదాస్, వేముల తిరుపతయ్య,కందగట్ల దయానందరెడ్డి తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి ఉత్పదకపై సమీక్షా సమావేశం

**ఏరియాలో ఆగస్టు మాసం వరకు 61శాతం బొగ్గు ఉత్పత్తి..**
**నిర్ధేశిత లక్ష్యాలను చేరుకునేందుకు ఉద్యోగులంతా కృషి చేయాలి..**
**ఏరియా ఇంచార్జి జిఎం.విజయప్రసాద్**





**మందమర్రి,సెప్టెంబర్01(సూర్యరేఖ)** సింగరేణి కంపెనీ వార్షిక నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకునేందుకు ఉద్యోగులంతా సమష్టిగా కృషి చేయాలని,మందమర్రి ఏరియాలో నిర్దేశించిన లక్ష్యంలో ఆగస్టు మాసానికి గాను 36శాతం ఉత్పత్తి సాధించగా,వార్షిక లక్ష్యంలో గడిచిన ఆగస్టు మాసం వరకు 61శాతం బొగ్గు ఉత్పత్తి సాధించామని ఏరియా ఇంచార్జి జనరల్ మేనేజర్ విజయప్రసాద్ వెల్లడించారు.సోమవారం ఏరియాలోని జిఎం కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో ఇంచార్జి జిఎం అధ్యక్షతన ఉత్పత్తి,ఉత్పాదకతపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గత నెలలో కురిసిన అతి భారీ వర్షాల మూలంగా ఉత్పత్తి కుంటు పడిందని,దీనికి తోడు భూగర్భ గనుల్లో కార్మికుల గైర్హాజరు మూలంగా ఆశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడంలో విఘాతం కలిగిందని,వర్షాలు తగ్గు ముఖం పట్టాక సమష్టిగా కృషి చేసి ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకుంటామనే నమ్మకంతో ఆశాభావం వ్యక్తం చేశారు.కేకే ఓసిలో ప్రొసెస్డ్ ఓబి(పిఓబి) ప్లాంటు ట్రయల్ రన్ పూర్తిచేసుకుని బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైందని,ఈ పిఓబి ప్లాంట్ వలన భవిష్యత్తులో కాసిపేట 1, కాసిపేట 2గనులలో సాండ్ స్టోవింగ్,డిపిల్లరింగ్ కి అంతరాయం కలగకుండా ఉంటుందని తెలిపారు. అలాగే ఏరియా పరంగా కేకే5 గనిలో 81శాతం, కాసిపేట 1గనిలో 56 శాతం,కాసిపేట 2గనిలో 66 శాతం,శాంతిఖనిలో 52శాతం,కేకే ఓసి లో వర్షాల మూలంగా 22 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందన్నారు. ఏరియాలో ఆగస్టు మాసానికి గాను రెండు లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి గాను కేవలం 72 వేల టన్నులు సాధించడం జరిగిందని రానున్న రోజుల్లో ఏరియాలో బొగ్గు ఉత్పత్తి మెరుగుపరిచి లక్షాలను సాధించేలా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని,ఉత్పాదకత పెంచేందుకు కార్మికులు, అధికారులు,కార్మిక సంఘాల నాయకులు సహకరించి బొగ్గు ఉత్పత్తిని పెంచేందుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ పర్సనల్ మేనేజర్ ఎండి ఆసిఫ్,ఐఈడి ఎస్ఈ కిరణ్ కుమార్ సీనియర్ పిఓ శంకర్ పాల్గొన్నారు

## జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ..

**జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్.**





**నారాయణపేట,సెప్టెంబర్01 (సూర్యరేఖ)**వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. సోమవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి సిబ్బంది హాజరు రిజిస్టర్ మందుల స్టాక్ రిజిస్టర్ను చూశారు.ఓపి,జనరల్ వార్డులను పరిశీలించి వైద్య సేవల గురించి ఆరాతీశారు. రోగులతో మాట్లాడి ఆసుపత్రి సేవలను గురించి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఆసుపత్రి ఆవరణ,బెడ్స్ పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసు కోవాలన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్యులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 50శాతం రిజర్వేషన్ ఇవ్వాలి..

**ముస్తాబాద్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** తెలంగాణ రాష్ట్ర శాసనసభలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ బిల్లుకు ఆమోదం తెలిపినందుకు బీసీ యువజన సంఘం జాతీయ కార్యదర్శి ఈడుగురాల సురేష్ గౌడ్ హర్షం వ్యక్తంచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వాతంత్ర్యం వచ్చి 77 సంవత్సరాలు అయిన బీసీలకు విద్య,ఉద్యోగం,లేక రాజకీయాల్లో వెనుకంజలో ఉంటూ వస్తున్నారు.శాసన సభలో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు వ్యతిరేకంగా ఎవరు పోరాటము చేసిన,కోర్టుకు వెళ్ళినా బీసీ నాయకులు,వారిని రాజకీయ సమాధి చేస్తామని హెచ్చరించారు.చట్ట సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ సాధించేవరకు ఈ పోరాటము ఆగదని తెలిపారు.

# సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీ,లతో సీ.ఎం.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్.






**నారాయణపేట,సెప్టెంబర్1(సూర్యరేఖ)** భారీ వర్షాలు,వరద సహాయకచర్యలపై సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎస్పీ,లతో సీ.ఎం.రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.హాజరైన మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి,సీతక్క కోమటిరెడ్డి వెంకటరెడ్డి జూపల్లి కృష్ణారావు,వివేక్ వెంకటస్వామి,అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీ.ఎం.సలహాదారు వేంనరేందర్ రెడ్డి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వివిధ విభాగాల ఉన్నతాధికారులు.ఈ వీడియోకాన్ఫరెన్స్ కు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లాకలెక్టర్ సిక్త పట్నాయక్ అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎస్.శ్రీను ఎస్.పి. యోగేష్ గౌతమ్,జిల్లా అధికారులు ఆర్.డి.ఓ, తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తల్లితండ్రుల పాదపూజ కార్యక్రమం..

**ముఖ్యఅతిథులను సన్మానించిన ఉత్సవ సమితి ఉప్పల్ కో-కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్**



**ఉప్పల్,సెప్టెంబర్01(సూర్యరేఖ)**భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ చల్ల ప్రభాకర్ ఆధ్వర్యం లో కుషాయిగూడ లో ఏర్పాటు చేసిన తల్లితండ్రుల పాదపూజ కార్యక్రమానికి భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రావినూతల శశిదర్,మల్కాజిగిరి పార్లమెంట్ ఇంచార్జ్ బుచ్చిరెడ్డి,లు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శశిదర్ మాట్లాడుతూ..మొక్కయి వంగనిది మానై వంగునా అన్నట్లు బాల్యం,విద్యార్ది దశ నుండే సనాతన ధర్మం తల్లితండ్రులు,గురువులు పట్ల భక్తి కలిగించాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కో-కన్వీనర్ పోతగాని గోపాల్ గౌడ్,నాచారం డివిజన్ కల్చరల్ ఇంచార్జ్ మంజులవాణి,కో-కన్వీనర్,లు,డివిజన్ కన్వీనర్,కో-కన్వీనర్,లు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు విజయం..నీట్ పేరెంట్స్

**వైద్య విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి..**
**సుప్రీం సుప్రీం తీర్పుపై నీట్ పేరెంట్స్ అసోసియేషన్ హర్షం..**



**రాజేంద్రనగర్,సెప్టెంబర్01(సూర్యరేఖ)**మెడికల్ అడ్మిషన్లో స్థానికత అన్న అంశంపై ఎట్టకేలకు నీట్ పేరెంట్స్ అసోసియేషన్ విజయం సాధించారు. మెడికల్ అడ్మిషన్లో స్థానికత కోసం తీసుకువచ్చిన జీఓ 33ని తప్పకుండా అమలు చేయాలని నీట్ పేరెంట్స్ అసోసియేషన్ ఇటీవల అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది.ఈ క్రమంలో సోమవారం సుప్రీంకోర్టు తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని తీర్పు ఇచ్చింది.ఇదే అంశంపై తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది.గతంలో తెలంగాణ రాష్ట్ర హైకోర్టు సింగిల్ జడ్జి,డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ తీర్పు వెలువరించింది.

**9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు..**

తెలంగాణలో చదవాల్సిందే అన్న నిబంధనను సుప్రీంకోర్టు ధర్మాసనం సమర్థించడం పట్ల నీట్ పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ చారి,ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్ పాడిశెట్టి హర్షం వ్యక్తం చేశారు.

# మెదక్ రహదారిపై మహిళా రైతుల ధర్నా





**యూరియా లభ్యం కాక ఆగ్రహం..**
**సీఐ,వ్యవసాయ శాఖ జోక్యం..**

**రామాయంపేట,సెప్టెంబర్01(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద సోమవారం ఉదయం రైతులు,మహిళా రైతులు,యూరియా కోసం భారీగా బారులు తీరారు.అయితే యూరియా రాకపోవడంతో ఆగ్రహించిన మహిళా రైతులు ప్రధాన రహదారిపై బైఠాయించి అర్ధగంటపాటు ధర్నాకు దిగారు.విషయం తెలుసుకున్న పట్టణ సీఐ వెంకటరాజాగౌడ్,ఎస్ఐ బాలరాజు అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. వారు రైతులకు భారీ వర్షాల ప్రభావంతో రవాణా అంతరాయం ఏర్పడిందని, అందు వల్ల యూరియా సరఫరాలో లోటు తలెత్తిందని వివరణ ఇచ్చి ధర్నా విరమింపజేశారు. తరువాత మండల వ్యవసాయ సహాయ సంచాలకుడు రాజనారాయణ మీడియాతో మాట్లాడుతూ... రామాయంపేట మండలంలో 2,500 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉంది. ఇప్పటివరకు 1,950 మెట్రిక్ టన్నులు మాత్రమే వచ్చాయి.భారీ వర్షాల కారణంగా రహదారులు,రైలు పట్టాలు దెబ్బతినడంతో కొరత ఏర్పడింది.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.సకాలంలో యూరియా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం" అని తెలిపారు.

# ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద యూరియా కోసం పడిగాపులు






**ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళా రైతులు..**

**రామాయంపేట,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద సోమవారం ఉదయం నుండి యూరియా కోసం రైతులు, ముఖ్యంగా మహిళా రైతులు భారీగా తరలివచ్చారు. నార్లాపూర్ కల్వకుంట మాదిగోనిపల్లి సుతార్పల్లి, ఆర్ వెంకటాపూర్ అక్కన్నపేట్,ఝాన్సీలింగాపూర్, దంతేపల్లి క్యాట్రియాల్ పర్వతాపూర్ లక్ష్మాపూర్, దామరచెరువు గ్రామాల నుండి రైతులు తెల్లవారుజామునే రామాయంపేటకు చేరుకున్నారు.అయితే అధికారులు యూరియా లభ్యం కాకపోవడంతో ఈరోజు సరఫరా ఉండదని తెలియజేయడంతో రైతులు ఒక్కసారిగా అవాక్కయ్యారు.గతంలో సోమవారం యూరియా వస్తుందని చెప్పిన అధికారులు,నేడు రాకపోవడం లేదని చెప్పడంతో మహిళా రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంలో రామాయంపేట క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ వివరణ ఇస్తూ "ప్రస్తుతం రామాయంపేట మండల కేంద్రానికి యూరియా అలాట్ కాలేదు.బుధవారం లేదా గురువారం నాటికి యూరియా వచ్చే అవకాశం ఉందని తెలిపారు.అయితే మహిళా రైతులు మాత్రం "ఈరోజు వస్తుందని అంటేనే వచ్చాం..యూరియా ఈరోజే ఇవ్వాలి"అని పట్టుబట్టారు.దీంతో అక్కడ ఉద్రిక్తపరిస్థితి నెలకొంది.

## ఏరియాను సందర్శించిన అధికారికి ఘన స్వాగతం..



**మందమర్రి,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** సింగరేణి ఐటి హెచ్ఓడిగా నూతనంగా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా ఏరియాను సందర్శించిన ఐటి హెచ్ఓడి హరప్రసాద్,కు ఏరియా ఇంచార్జ్ జిఎం విజయ్ ప్రసాద్ పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. సోమవారం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు ఫేస్ రికగ్నైజేషన్ సిస్టం (ఎఫ్ఆర్ఎస్),వెహికల్ ట్రాకింగ్ సిస్టం (విటిఎస్)ల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్,డిజిఎం ఎఫ్అండ్ఏ ఆర్వీఎస్ఆర్కే ప్రసాద్,ఐఈడి ఎస్ఈ.కిరణ్ కుమార్,ఐటీ సీనియర్ ప్రోగ్రామ్ రవి,ఎన్విరాన్మెంటల్ అధికారి వెంకట్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అశుభాన్ని తొలగించి,శుభాన్ని ప్రసాదించే వినాయకుడిని పూజిద్దాం..

**బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్**



**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** గణపతి నవరాత్రులలో భాగంగా గుడిమల్కాపూర్ సత్యనారాయణనగర్ కాలనిలో శ్రీబాలగణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథ మండపానికి బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కమిటీ సభ్యులు అంబటి శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ..మన ఇంటికీ,మన కుటుంబానికీ,మన సమాజానికీ అధిష్టానుడు వినాయకుడిని అశుభాన్ని తొలగించి,శుభాన్ని ప్రసాదించే విఘ్నేశ్వరుడిని పూజిద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఉపాధ్యక్షులు అంబటి సంతోష్,కోశాధికారి ముదిగొండ నర్సింగ్,సభ్యులు పులిపాటి హరీష్,దాసరి మధుసూదన్,తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్ చౌరస్తా వద్ద ర్యాలీ సంబరాలు...

**కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరలి రావాలి..**
**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లేశంగౌడ్**



**కొల్చారం,సెప్టెంబర్01 (సూర్యరేఖ)** తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం నేపథ్యంలో మంగళవారం ఉదయం 10:00 గంటలకు అంబేద్కర్ విగ్రహం నుంచి నర్సాపూర్ చౌరస్తా వరకు ర్యాలీ,పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించడం జరుగుతుంది. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే,లోక్ సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్,మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపారు.నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి,మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులుగౌడ్ ఆదేశాల మేరకు కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,అన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, అన్ని మండలాల అధ్యక్షులు,మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు,మహిళా కాంగ్రెస్ నాయకులు, తాజా మాజీ ఎంపీటీసీలు,సర్పంచ్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ఎస్ యుఐ నాయకులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలు కార్యకర్తలు,తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

## వైశ్య భవనంలో వినాయక 75వ వజ్రోత్సవ వేడుకలు...

**హనుమాన్ చాలీసా పారాయణం,దాండియా సాంస్కృతిక కార్యక్రమం..**



**రామాయంపేట,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో వినాయక 75వ వజ్రోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు ఎనిశెట్టి శ్రీవాణి, ప్రధాన కార్యదర్శి బొమ్మెర్ల లావణ్య,ల ఆధ్వర్యంలో 150 మంది ఆర్యవైశ్య మహిళలు కలిసి వినాయక మండపం వద్ద ఏకధాటిగా హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి హాజరైన సంఘ సభ్యులు గణనాథుడికి నేతి పీడతో మాలలు తయారు చేసి సమర్పించగా,అర్చకుల చేత ప్రత్యేక పూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా సాయంత్రం గణనాథుడికి ప్రత్యేక పూజ అనంతరం 200 మంది ఆర్యవైశ్య మహిళలతో దాండియా సాంస్కృతిక కార్యక్రమం జరగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎనిశెట్టి శ్రీవాణి,బొమ్మెర్ల లావణ్య,లు మాట్లాడుతూ... రామాయంపేట పట్టణ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని కోరుకుంటున్నాం.. భక్తులకు అల్పాహారం,తీర్థప్రసాదాలు అందజేశారు.

# పత్తికుంట చెరువును పరిశీలించిన రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి





**రాజేంద్రనగర్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని పత్తికుంట చెరువులో భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన రాజేంద్రనగర్ లోని పత్తికుంట చెరువును ఆయన అధికారులతో కలిసి సందర్శించారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకొని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నామన్నారు.ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడ్డా అధికారుల దృష్టికి తీసుకురావాలని,వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.నిమజ్జనం ప్రశాంతంగా, పకడ్బందీగా జరిగేందుకు అవసరమైన ఏర్పాట్లు, చర్యలు తీసుకుంటున్నట్లు డిప్యూటీ కమిషనర్ సురేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఈఈ నరేందర్ గౌడ్,హెల్త్ ఆఫీసర్ రజినీకాంత్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి వై. శ్రీధర్, ఈ.వేణు గోపాల్,కాంట్రాక్టర్ బ్రహ్మం,పోలీస్ ఆఫీసర్ వెంకటేష్,ఇతర సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం







**బెల్లంపల్లి,సెప్టెంబర్01(సూర్యరేఖ)** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సోమవారం మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గణనాతుని వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు దంపతులు శ్రీలక్ష్మిగణపతి హెూమం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ...ప్రతి ఏటా శ్రీవీరబ్రహ్మేంద్ర స్వామి ఆశీస్సులతో వినాయక నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా మహాఅన్నదాన కార్యక్రమం నిర్వహించి సుమారు 1200 మందికి అన్నదానం చేసినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండేటట్టు వినాయకుడు దీవించాలని వేడుకున్నారు.ఉత్సవ కమిటీ సభ్యులకు ప్రత్యక్షంగా,పరోక్షంగా సహాయ సహకారాలు అందించిన ప్రతి సభ్యుడికి పేరుపేరునా బెల్లంపల్లి మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కార్యవర్గ సభ్యులకు అధ్యక్షులు అక్కెనపెల్లి సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి జన్నం సత్యనారాయణ,కోశాధికారి శ్రీరామోజు లక్ష్మణ్ ధన్యవాదాలు తెలియజేశారు.

# విఘ్నేశ్వరుని ఆశీస్సులు తీసుకున్న బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు

**విఘ్నేశ్వరుని ఆశీస్సులు అందరిపై ఉండాలి..**
**యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు**





**కొల్చారం,సెప్టెంబర్01(సూర్యరేఖ)** కొల్చారం మండలంలోని తుక్కాపూర్,కోనాపూర్, పైతర పోతం శెట్టిపల్లి,చిన్నగనాపూర్ వివిధ గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ యువత ఆధ్వర్యంలో అన్ని గ్రామాలలోని విగ్నేశ్వరుని ఆశీస్సులు తీసుకున్న కొల్చారం మండలం యువత విభాగం అధ్యక్షులు తుంకులపల్లి సంతోష్ రావు,యువత ఐకాన్ అధ్యక్షులు రవితేజరెడ్డి,కొల్చారం మండలం బీఆర్ఎస్ వైస్ ప్రెసిడెంట్ బైకరి శ్రీకాంత్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ అరె రవీందర్ కొమ్ముల సురేష్ గౌడ్ అన్వేష్ కృష్ణ నవీన్ రాజు ప్రవీణ్ దుర్గేష్,కిట్టు, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు సోమవారం వివిధ గ్రామాలలో విఘ్నేశ్వరుని ఆశీస్సులు తీసుకున్నారు.ఈ సందర్భంగా కొల్చారం మండల యువత విభాగం అధ్యక్షుడు తుంకులపల్లి సంతోష్ రావు మాట్లాడుతూ... విఘ్నేశ్వరుని ఆశీస్సులతో పాడి పంటలు,పశువులు,ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అకాల వర్షంతో దెబ్బతిన్న రైతుల వేసిన పంట దెబ్బతిన్న కుటుంబాలకు,విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఉండాలని,వారు పండించే పంటలో పదికి నురంతలుగా ఎదగాలని విఘ్నేశ్వరుని కోరుకున్నట్లు అనారోగ్యంతో బాధపడుతున్న వారిపై విఘ్నేశ్వరుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు సంతోష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్చారం మండలం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా కాంగ్రెస్ పార్టీ..

**కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు పాకా జ్ఞానేశ్వరి**



**కామారెడ్డి,సెప్టెంబర్01(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లాలో వరద బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ భరోసా ఇచ్చారు.టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీలు సినీ నటి విజయశాంతి,ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్,బల్మూరు వెంకటిశంకర్ నాయక్,రాష్ట్ర యువజన నాయకుడు ఇలియాస్ అలీ,ల ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో వరద బాధితులతో కలిసి పాక జ్ఞానేశ్వరి రవిప్రసాద్ పాల్గొన్నారు.బాధితులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని,త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరద నష్టం అంచనావేసి బాధితులకు వరద సాయం చేస్తారని ఆమె తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాహూస పీతమైన నిర్ణయం తీసుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసీ డిక్లరేషన్ ప్రకటించి ఈరోజు దాన్ని అమలు చేసి భాగంలో ముందడుగు వేయడం బీసీలకు న్యాయం జరుగుతుందని ఆమె అన్నారు.

## బాలాజీనగర్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికల ప్రక్రియ ప్రారంభం..

**ఓటు హక్కు కలిగేందుకు సభ్యులు తమ పాత బకాయిలు పూర్తిగా చెల్లించాలి..**

**నాంపల్లి,హైద్రాబాద్,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** బాలాజీనగర్ కాలనీ కమిటీ హాల్లో 31ఆగస్టున జరిగిన సమావేశంలో బాలాజీనగర్ కాలనీ సంక్షేమ సంఘం పాలక మండలి ఎన్నికల కోసమై ఎన్నికల అధికారి సలీం నియమించి అయన సమక్షంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైనదని,దీనిపై బాలాజీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ ముఖ్యమైన సమాచారం విడుదల చేయడం జరిగిందని ఓ ప్రకటనలో తెలిపారు.ఓటు హక్కు కలిగేందుకు సభ్యులు తమ బకాయిలు 2 సెప్టెంబర్ 2025 లోపు పూర్తిగా చెల్లించాలని,పూర్తిగా చెల్లింపు చేసిన సభ్యులకే ఓటు హక్కు ఉంటుందన్నారు.25 జూన్ 23 నాడు బాలాజీనగర్ కాలనీ జనరల్ బాడీ మీటింగ్ లో ఓనర్స్ మెంబర్షిప్ ప్రతి సంవత్సరానికి 500 రూపాయలు సెక్యూరిటీ గాడ్ కి ప్రతి నెల 100 రూపాయలుగా వసూలు చేయవలసిందిగా నిర్ణయించడం జరిగిందని తెలిపారు.ఇదే విషయాన్ని ఆదివారం ప్రస్తావించినప్పుడు కొందరు డబ్బులు కట్టని వాళ్లు కూడా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు అని గొడవ చేశారని,బాలాజీ నగర్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ దీనిని తిరస్కరించినందుకు కట్టిన వాళ్లకే ఓటు హక్కు కల్పిస్తాము అన్నందుకు కమిటీ మెంబర్స్ ని,పెద్దలను దూషించి అసభ్యకరంగా,ఆమర్యాదగా మాట్లాడి గొడవ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల అధికారి సలీం ఈ పరిణామాలని గొడవలను చూసి అసంతృప్తితో మీటింగ్ హాల్లో నుంచి వెళ్లిపోవడం జరిగిందన్నారు.ఈ పరిణామాల నేపథ్యంలో ఓటు హక్కు కేవలం బకాయిలు పూర్తిగా చెల్లించిన సభ్యులకే వర్తించనుందని,దయచేసి కాలనీ అభివృద్ధిలో బాధ్యతగా భాగస్వాములు కావడానికి 2 సెప్టెంబర్ 25లోపు పూర్తి బకాయిలు చెల్లించండని బాలాజీనగర్ కాలనీ సంక్షేమ సంఘం కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేస్తుంది.

## గణేశ్ నిమజ్జనంలో విషాదం.. ఒకరి మృతి



**రాజేంద్రనగర్,సెప్టెంబర్01(సూర్యరేఖ)** ఎంతో భక్తి శ్రద్ధలతో వినాయక ఉత్సవాలను జరుపుకున్న ఆ కుటుంబాల్లో తీరని విషాదం చోటుచేసుకుంది హిమాయత్ సాగర్ లో గణేష్ నిమజ్జనానికి వచ్చిన ఓ యువకుడు ప్రమాదవశాత్తు కాలుజారి హిమాయత్ సాగర్ లో పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నగరంలోని గుడిమల్కాపూర్ కు చెందిన సాయికుమార్(28)సాఫ్ట్ వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నాడు.ఐదు రోజులపాటు తన ఇంట్లో గణనాథుని పూజించిన సాయికుమార్ ఆదివారం సాయంత్రం హిమాయత్ సాగర్ లో నిమజ్జనం చేసేందుకు వచ్చాడు. అనుమతి లేకుండా హిమత్ సాగర్ లోకి వెళ్లి గణపతిని నిమజ్జనం చేశాడు. అక్కడే ఉన్న ఒక బండరాయిపై కాలు పెట్టడంతో ఒక్కసారిగా కాలుజారి చెరువులో పడిపోయాడు. నీటిలో మునిగిపోతున్న సాయికుమార్ ను చూసి అతని వెంట వచ్చిన స్నేహితుడు సాయికుమార్ ని కాపాడాలని ప్రయత్నించాడు.అప్పటికే సాయికుమార్ నీటిలో మునిగిపోయాడు.వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చీకటి పడడంతో వెనుతిరిగారు.సోమవారం ఉదయం యువకుడు శవాన్ని సాగర్ లో నుంచి తీసి కేసు నమోదు చేసుకొని రాజేంద్రనగర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## యూరియా కోసం రైతులు, దిగులు చెందొద్దు

**రైతులకు,ఎరువుల కొరత లేకుండా చూస్తాం**
**-ధన్వాడ మండల,వ్యవసాయ శాఖ అధికారి నవీన్**



**నారాయణపేట, సెప్టెంబర్ 1(సూర్యరేఖ):** ధన్వాడ పిఎసిఎస్ లో ప్రతి రోజు రైతులకు యూరియా అందుబాటులో ఉంటుందని రైతులకు ఏ రోజు యూరియా,ఆ రోజు ఎప్పటికప్పుడు పంపిణీ చేస్తున్నామని నారాయణ పేట జిల్లా ధన్వాడ మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ అన్నారు. సోమవారం ఫోన్ ద్వారా పత్రిక విలేక రులతో రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. రైతులకు టోకెన్ సదుపాయం ఏర్పాటు చేసినందుకు ధన్వాడ మండల రైతులకు అందరికీ యూరియా బస్తాలను పంపిణీ చేసే విధంగా ప్రయత్నం చేస్తున్నామని రైతులెవ్వరూ ఇబ్బంది పడకుండా సకాలంలో యూరియా బస్తాలను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతిరోజు రైతుల సంఖ్యను బట్టి వారికి యూరియా బస్తాలు ఇవ్వడం జరుగుతుందని సోమవారం ఒక్క రోజు 300 యూరియా బస్తాలను పంపిణీ చేశామని దానితో పాటు నానో యూరియా స్ప్రే బాటిల్స్ అధిక మొత్తంలో రైతులు వాడుతున్నారని అందుకు రైతులెవ్వరూ దిగులు చెందొద్దని ధన్వాడ మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ తెలిపారు.

# శ్రీచైతన పాఠశాల బిల్డింగ్ యాజమాన్యం పై చర్యలు చేపట్టాలి









**జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేసిన ఐఎన్టియుసి పట్టణ అధ్యక్షులు రంజిత్ గౌడ్**

మందమర్రి,సెప్టెంబర్01(సూర్యరేఖ) శ్రీచైతన్య పాఠశాల బిల్డింగ్ యాజమాన్యం వ్యవహారిస్తున్న తీరు పట్ల విసుగుచెందిన మందమర్రి ఐఎన్టీయూసి పట్టణ అధ్యక్షులు వడ్లకొండ రంజిత్ గౌడ్ పాఠశాలపై చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం మంచిర్యాల కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజవాణి కార్యక్రమంలో కలెక్టర్ కుమార్ దీపక్ కు ఫిర్యాదు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ...స్థానిక మందమర్రి శ్రీచైతన్య స్కూల్ లో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షపు నీటితో విద్యార్థులు వారి తల్లితండ్రులు పని చేస్తున్న ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులకు గురువా తున్నారని చిన్నపాటి వర్షం కురిసినా వర్షపు నీరు ఆగి బురదగా మారి విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆరోపించారు. పాఠశాలలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక,అనేకసార్లు వర్షపు నీరు నిండు కుండలా తయారయ్యిందని నీటి నిల్వతో దోమలు ఏర్పడుతున్నాయని విద్యార్థుల తల్లితండ్రులు పలు మార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు.అంతేకాకుండా కొన్ని క్లాస్ రూముల్లో పిల్లలకు సరైన వెలుతురు లేకుండా బోదిస్తున్నారని గత 3 సంవత్సరాలుగా శ్రీచైతన్య పాఠశాల బిల్డింగ్ యాజమాన్యం నిర్లక్ష్యపు ధోరణితో వ్యవహారిస్తున్న తీరుపట్ల ఆవేదన చెందారు. పాఠశాల ఏజీఎం అరవింద రెడ్డిని చరవాణిలో పలు మార్లు సంప్రదించగా స్పందించడం లేదని తెలిపారు. వేలకు వేలు ఫీజులు వసూళ్లు చేస్తున్న ఈ కార్పొరేట్ వ్యవస్థపై కఠిన చర్యలు తీసుకోవాలని,ఎంతో మంది విద్యార్థుల తల్లితండ్రులు వాపోతున్నారన్నారు. మరోసారి పిల్లలకు ఎలాంటి అసౌక ర్యం కలగకుండా విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని రంజిత్ గౌడ్ కోరారు.

# బెల్లంపల్లి పట్టణంలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు పటిష్టం





**బెల్లంపల్లి,సెప్టెంబర్01(సూర్యరేఖ)** బెల్లంపల్లి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల అనంతరం నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, భద్రతగా సాగేందుకు అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేపట్టారు.బెల్లంపల్లి డీసీపీ భాస్కర్,సబ్ కలెక్టర్ మనోజ్,మున్సిపల్ కమిషనర్ రమేష్,లు కలిసి స్థానిక పోచమ్మ చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, చెరువు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేయడం,విద్యుత్ దీపాలు వెలిగించడం గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచడం వంటి చర్యలు తప్పనిసరిగా ఉండాలని అధికారులు ఆదేశించారు. ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ రవాణా సౌకర్యాలు తాగునీటి వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.మున్సిపల్ కమిషనర్ రమేష్ మాట్లాడుతూ...నిమజ్జన ప్రాంతాలలో శుభ్రతా పనులు లైటింగ్ తాగునీటి సౌకర్యాలు పూర్తి స్థాయిలో ఉండేలా మున్సిపల్ సిబ్బంది కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల భద్రతే తమకు ప్రధానమని అధికారులు స్పష్టం చేస్తూ,గణేష్ నవరాత్రి నిమజ్జన కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమన్వయంతో శాంతియుత వాతావరణంలో విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు.

# ఎమ్మెల్యే పేరుతోనే దందాలు

**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే నాగరాజు ఇప్పుడు అదే పరిస్థితి ఎదుర్కొంటున్నారంట. ఆ ఎమ్మెల్యే చుట్టూ చేరిన అనుచర గణం తీరుతో ఆయన అభాసుపాలవుతున్నారట. ఇంతకీ ఎవరు ఎమ్మెల్యే నాగరాజుకి ఆ పరిస్థితి ఎందుకొచ్చింది? ఆయన చుట్టూ జరుగుతున్న గూడుపుఠాణి ఏంటి..? వర్ధన్న పేటలో ఆరూరి రమేష్‌పై విజయం సాధించిన నాగరాజు. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తన తొలి ప్రయత్నంలోనే బలమైన బీఆర్ఎస్ అభ్యర్థి ఆరూరు రమేష్‌తో తలపడి గెలిచారు. దాంతో తర్వాత చాలామంది ద్వితీయ శ్రేణి బీఆర్ఎస్ నాయకులు నాగరాజు చెంతన చేరారు. ఎన్నికల ముందు నుంచి నాగరాజు గెలుపు కోసం పని చేసిన నేతలను కాదని తామే అన్నింటా ఆధిపత్యం చూపించే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో రాజకీయంగా తొలి అడుగులు వేస్తున్న నాగరాజును వలస నేతలు తమకు అనుకూలంగా మార్చుకునే ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది. అంతేకాదు, ఎమ్మెల్యే తమ మాట జవదాటడని చెప్తూ.. ఇష్టారీతిన సెటిల్మెంట్లకు పాల్పడు తున్నారనే ఆరోపణలు గుప్పుమంటున్నాయట. పర్వతగిరి మండలానికి చెందిన ఓ నాయకుడు తన గ్రామంలోని సివిల్ పంచాయతీలలో తల దూర్చి ఇరువర్గాల నుండి లక్షల రూపాయలను సెక్యూరిటీ డిపాజిట్ల పేరుతో వసూలు చేస్తున్నారట. మరోవైపు నియోజకవర్గ పరిధిలో పనిచేస్తున్న ఎస్సైలు సైతం నిబంధనలను అతిక్రమించి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని ఆరోపణలో వినిపిస్తున్నాయట. వర్ధన్నపేట లో ఓ ఎస్ఐపై కమిషనర్‌కు ఫిర్యాదు. ఎమ్మెల్యే నాగరాజు పోలీస్ కమిషనర్ గా రిటైర్ కావడం, పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో సంబంధాలు ఉండడంతో? తాము ఏం చేసినా చెల్లుతుందనే ధీమాతో కొంతమంది ఎస్ఐలు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నార ట. వర్ధన్నపేటలో ఓ ఎస్ ఐ, తన పరిధిని అతిక్రమించి స్టేషన్‌కు వచ్చిన బాధితులను బెదిరించడం, ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయడంతో పోలీస్ కమిషనర్ కి వరుస ఫిర్యాదులు వెళ్లాయట. దీంతో కొద్ది రోజుల క్రితమే ఆ ఎస్సైపై వరంగల్ పోలీస్ కమిషనర్ బదిలీ వేటు వేశారు. పర్వతగిరి సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న మరో ఎస్సై అక్రమ ఇసుక రవాణాకి వంత పాడుతూ.. నెలవారి వసూళ్లు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయట.ఎమ్మెల్యే నాగరాజు తమ డిపార్ట్‌మెంట్ నుండే వచ్చారు కాబట్టి?తాము ఏం చేసినా, అడిగేవారు లేరని ప్రచారం చేసుకుంటుండడం తో బాధితులు ఎవరు ఎమ్మెల్యేకు పోలీసుల తీరుపై ఫిర్యాదు చేసేందుకు సాహసించడం లేదనే టాక్ వినిస్తోంది. నాగరాజు గూటికి చేరిన మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అనుచరులు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన కొండేటి శ్రీధర్ అనుచరులుగా పనిచేసిన హసన్పర్తి, పర్వతగిరి, మడికొండ మండలాలకు చెందిన కొత్తపల్లి నాయకులు ఇప్పుడు ఎమ్మెల్యే నాగరాజు అనుచరులు గా మారిపోయారు. కొండేటి శ్రీధర్ వెనకే ఉంటూ అక్రమాలకు పాల్పడి కోట్లల్లో వెనకేసుకున్న ఆ నేతలు ఐదేళ్లలో.. కొండేటి శ్రీధర్ రాజకీయ భవిష్యత్తుకు సమాధి కట్టారనే టాక్ నియోజకవర్గంలో ఉందట. ప్రస్తుతం ఆ నాయకులే ఇప్పుడు నాగరాజు చెంతన చేరారని కాంగ్రెస్ పార్టీ అభిమానులు గుసగుసలాడు కుంటున్నారు. పర్వతగిరి మండలానికి చెందిన ఓ నాయకుడు సెటిల్మెంట్ల దందాకు తెరలేపి, ఎమ్మెల్యేని కూడా పంచాయతీ లు చేయమంటురని స్థానికంగా ప్రచారం జరుగుతోంది.

## యూరియా కోసం ధర్నా



**ముస్తాబాద్,సెప్టెంబర్1(సూర్య రేఖ):**యూరియా కోసం రైతులు సిద్దిపేట,కామారెడ్డి ప్రధాన రహదారిపై రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పెద్ద ఎత్తున రైతులు బైఠాయించి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పట్టణ అధ్యక్షుడు ఎద్దండి నరసింహ రెడ్డి మాట్లాడుతూ..గత పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో రైతులకు యూరియా కొరత లేదు,కరెంట్ కొరత లేదు,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక రైతులకు అరిగోస వచ్చిందని,రైతులు కన్నీరు మున్నీరు పెడుతున్నార న్నారు.పొట్ట మీద ఉన్న వరి సెనుకు యూరియా చల్లుదామంటే యూరియా లేదు,కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తుందని సకాలములో రైతులకు యూరియా అందించకపోతే పంట దిగుబడి రాక రైతులు అప్పుల పాలై ఆత్మహత్యాలకు పాల్పడే అవకాశం ఉందని ఈ సందర్భంగా అన్నారు.

## జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలు

**సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్2గోవర్ధన్**




**మందమర్రి,సెప్టెంబర్ 01(సూర్యరేఖ)** జాప్యం లేకుండా సీఎంపిఎఫ్ సేవలను సింగరేణి ఉద్యోగులకు త్వరగా అందించేందుకు కృషి చేస్తున్నామని సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ 2 గోవర్ధన్ స్పష్టం చేశారు.మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సీ.ఎం.పి.ఎఫ్,పెన్షన్,లకు సంబంధించిన లావాదేవిలు అన్నీ సి-కేర్స్ పోర్టల్ ద్వారా మాత్రమే జరుగుతున్నట్టు తెలిపారు.అలాగే కొత్తగా సీ.ఎం. పి.ఎఫ్ పెన్షన్ కి సంబంధించిన క్లెయిమ్స్ త్వరగతిన పూర్తి చేయడానికి ప్రయాస్ అనే పద్దతిని తీసుకువచ్చామని అన్నారు.బొగ్గు మంత్రిత్వశాఖ ఆదేశాల మేరకు జీరో పెండింగ్ గా సీ.ఎం పి.ఎఫ్ పెన్షన్ సంబంధించిన క్లైములను సెటిల్ చేస్తున్నామని అన్నారు.మధ్యవర్తులు ప్రమేయం లేకుండా సీ.ఎం.పి.ఎఫ్ సేవలను పారదర్శకంగా పొందవచ్చు అని కార్మికులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.మందమర్రి ఏరియా ఇన్చార్జ్ జనరల్ మేనేజర్ విజయ్ ప్రసాద్ మాట్లాడుతూ...ఈ ప్రయాస్ ద్వారా సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ కి సంబందించిన సమస్యలు లేకుండా చూసేందుకు ప్రయత్నిస్తు చర్యలు తీసుకుంటున్న అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో సి.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ 2 గోవర్ధన్,ఇంచార్జ్ పర్సనల్ మేనేజర్ ఎం.డి ఆసిఫ్, డి.వై.పి.ఎం సందీప్,సీనియర్ పర్సనల్ ఆఫీసర్ శంకర్, సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ ఆఫీసు సిబ్బంది,అన్ని గనుల సంక్షేమ అధికారులు,క్లరికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## లలితాదేవి నర్సింగ్ హోమ్‌లో వినాయక ప్రతిష్ట..




**రామాయంపేట,సెప్టెంబర్ 01 /(సూర్యరేఖ)** రామాయంపేట పట్టణంలోని లలితాదేవి నర్సింగ్ హోమ్ ఆసుపత్రిలో డాక్టర్ రాణి అపర్ణ దేవి,బిక్షపతి గౌడ్ దంపతులు వినాయకుడిని ప్రతిష్టించారు. వీరితోపాటు ఆస్పత్రి సిబ్బంది అందరూ కలసి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా వినాయక నిమజ్జన కార్యక్రమం జరిగింది.బ్యాండు మేళాలతో ఊరేగింపు నిర్వహించగా చిన్నారుల నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,